# ప్రజాజ్యోతి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 19 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 72 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: అష్టమి - 15:09:36 వరకు నక్షత్రంధనిశ్ఠ - 24:50:46 వరకు కరణంకౌలవ - 15:09:36 వరకు, తైతిల - 27:24:43 వరకు పక్షంకృష్ణ యోగంబ్రహ్మ - 26:07:47 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఈ-గవర్నేన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

**తమిళనాడు అనుసరిస్తున్న విధానం అనుసరణీయం**

**రాష్ట్రాలకు కేంద్ర కేబినేట్ కార్యదర్శి సోమనాథన్**

హైదరాబాద్,మే18(ప్రజాజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింపుల్ ఈ-గవర్నేన్స్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ మిగతా1 2లో..

## నగరంలో అంతర్జాతీయ మ్యూజియం డే వేడుకలు

**రాష్ట్రంలో ఆరు గిరిజన మ్యూజియంల ఏర్పాటు**

హైదరాబాద్,మే18(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మ్యూజియం డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ మిగతా 2లో..



# మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

- ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం
- ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు
- నార్వే పర్యటనలో ప్రధాని మోడీ కీలక ప్రకటన

న్యూఢిల్లీ,మే18(ప్రజాజ్యోతి): భారత్-నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం మిగతా 12లో..

# కొలువుదీరిన కేరళం

## కేరళం సీఎంగా సతీశన్ ప్రమాణం

- 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు
- 14 మంది తొలిసారిగా బాధ్యతలు
- కేరళంలోనూ మహిళలకు ఉచిత బస్సు
- సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక విభాగం
- ఆశావర్కర్ల గౌరవ వేతనం 3వేలకు పెంపు
- కేరళం సిఎం సతీశన్ కీలక నిర్ణయాలు

**హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి**

తిరువనంతపురం,మే18(ప్రజాజ్యోతి): కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ మిగతా 2లో..





# ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్' కీలకం

**తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం**

**మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి**

హైదరాబాద్,మే18(ప్రజాజ్యోతి): ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మిగతా 12లో..

## నిజామాబాద్‌కు పంగనామాలు

- ఇచ్చిన హామీలను పట్టించుకోని రేవంత్
- తలెత్తుకోలేక పోతున్న టీపీసీసీ చీఫ్
- మీడియా సమావేశంలో ఎంపి అర్వింద్ విమర్శలు

నిజామాబాద్,మే18(ప్రజాజ్యోతి): నిజామాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టారని స్థానిక ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. ఔటర్ రింగ్ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ హామీలు ఏమయ్యాయని అన్నారు. ఈ హామీలు నెరవేర్చకపోవడంతో మిగతా 12లో..

## నక్సల్స్ రహిత రాష్ట్రంగా
# తెలంగాణ

- నక్సలిజాన్ని సమూలంగా అణచివేశాం
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడి
- కృషిచేసిన పోలీస్ అధికారులను సన్మానం



రాయ్‌పూర్,మే18(ప్రజాజ్యోతి): దేశాన్ని పట్టి పీడిస్తున్న వామపక్ష తీవ్రవాదానికి ముగింపు పలికి, నక్సలిజం రహిత సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్ లో సోమవారం నాడు తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీస్ అధికారులను ఆయన సన్మానించారు .తెలంగాణ రాష్ట్రంలో నక్సలిజాన్ని సమూలంగా అణచివేసి, రాష్ట్రాన్ని నక్సల్స్ రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులను సన్మానించారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంను మిగతా 2లో..


## కెబిఆర్ పార్క్ చుట్టూ చెట్ల నరికివేతపై స్టే

**సుప్రీం ఆదేశాలతో నిలిచిపోనున్న ఫ్లై ఓవర్ నిర్మాణాలు**

న్యూఢిల్లీ,మే18(ప్రజాజ్యోతి): కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చెట్ల నరికివేతపై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఎకో సెన్సిటివ్ జోన్ లోపల చెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నరకరాదని ఉన్నత




న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టగా.. చెట్ల నరికివేతపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో మిగతా 12లో..






## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- ట్రక్కును ఢీకొన్న కంటెయినర్..
- ప్రమాదంలో పదిమంది మృతి



ముంబై,మే18(ప్రజాజ్యోతి): మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లిఒ బృందందతో వెళుతున్న ట్రక్కును కంటెయినర్ ఢీకొనడంతో పదిమంది దుర్మరణం చెందారు. ముంబై – అహ్మదాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో 10 మందికిపైగా మిగతా 2లో..

## బండి భగీరథ్‌పై
# అదనపు సెక్షన్లు

**మరింత పకడ్బందీగా కేసు విచారణ**

**నేరం రుజువైతే పదేళ్లు జైలు శిక్ష !**

హైదరాబాద్,మే18(ప్రజాజ్యోతి): పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్‌పై పోలీసులు మరో సెక్షన్ అదనంగా చేర్చారు. బీఎన్ఎస్ 64(2)(ఓ) సెక్షన్‌ను నమోదు చేశారు. బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం చేశాడనే ఆరోపణలపై ఈ సెక్షన్ దర్యాప్తు అధికారులు జత చేశారు. దీనిప్రకారం నేరం రుజువైతే పదేళ్లకు మించి జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఒక్కోసారి జీవిత ఖైదు కూడా విధించవచ్చు. మిగతా 2లో..



## బండి సంజయ్ రాజీనామా కోరుతూ ఆందోళన

**సిరిసిల్లలో బీఆర్ఎస్, బీజేపీల ఘర్షణతో ఉద్రిక్తత**

రాజన్న సిరిసిల్ల,మే18(ప్రజాజ్యోతి): సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్టయిన నేపథ్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని పాత బస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న మిగతా 2లో..

# సంపాదకీయం

## పాలకులే సంక్షోభాల సృష్టికర్తలు!

ప్రపంచంలో ఎప్పుడూ ఏదో ఓ సంక్షోభం వస్తూనే ఉంటుంది. ఇరాన్ సంక్షోభం ఇంకా ముగియలేదు. ట్రంప్ మరోమారు రంకెలు వేస్తున్నారు. బాంబులు వేస్తామని బెదిరిస్తున్నారు. ఇదే జరిగితే మరింత ఆర్థిక సంక్షోభం తప్పేలా లేదు. ఈ సంక్షోభాలకు భయపడి సంసారం చేద్దామ లేక ఇల్లు చక్కబెట్టుకుందామా అన్నది పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా ప్రధాని మోడీ ఆర్థిక చర్యలు దిద్దుబాటు లాగా లేవు. కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన వేళ కేవలం కాన్వాయ్‌లో కార్లు తగ్గించడంతో సరిపెట్టేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గుతోంది. సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. వేలకోట్లు వడ్డీలు కట్టడానికే వెచ్చిస్తున్నాయి. ఇందులో తెలుగు రాష్ట్రాలు ముందు న్నాయి. అప్పులు చేసి మరీ పథకాలు అమలు చేస్తున్నారు. ఇంట్లోకి వెళ్లి వండిపెట్టడమే తరువాయి అన్నట్లుగా పథకాలను వండి వారుస్తున్నారు. దీంతో ప్రభుత్వాన్ని నడపడానికి నిత్యం అప్పులు చేయడం, ఉన్న భూములను అమ్మేయడం అలవాటు చేసుకున్నారు. ఓట్ల కోసం నానాగడ్డి కరుస్తారనడానికి ఈ పథకాలే నిదర్శనం. ఇకపోతే పొదుపు విషయంలో ప్రజాప్రతినిధులకు లెక్కేలేదు. గతంలో మంత్రులు, ముఖ్యమంత్రులు సాధారణ ప్రజల్లాగా విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ఏకంగా ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. హెలికాప్టర్లకు కొదవే లేదు. మంత్రులు, ఇతర ప్రముఖులు కూడా చీటికీ మాటికీ ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లు వాడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అత్యవసరంగా వెళ్లడానికి వేరు. కానీ ప్రతి కార్యక్రమం కోసం విమానాలు, హెలికాప్టర్లు విచ్చలవిడిగా వాడేస్తున్నారు. చంద్రబాబు అయితే స్వర్ణాంధ్ర, పెన్షన్ల పంపిణీకి చేస్తున్న ఆర్భాటం అంతాఇంతాకాదు. వీటికి వెళ్లకుండా కార్యక్రమాలను నడిపించేవచ్చు. కానీ ఆయన నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో ప్రజల్లో ఉండడం కోసం నానా తంటాలు పడుతుంటారు. ముందుగా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమాలకు ప్రత్యేక విమానాల అవసరం ఏమిటన్నది బాబు చెప్పాలి. అంతెందుకూ, ఇదివరకు మంత్రులు రైళ్లలో ప్రయాణించేవారు. ఇప్పుడు ఎంతమంది రైలెక్కుతున్నారన్నది తెలియదు. అయితే విమానం లేదా భారీ కాన్వాయ్‌లు వేసుకొని ఊరేగుతున్నారు. మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు. ఒకప్పుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లలో ఇన్ని వాహనాలు ఉండేవి కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సైతం మూడు వాహనాలే వినియోగించేవారు. వారి భద్రతను నలుగురైదుగురు సిబ్బంది మాత్రమే చూసేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో వాహనాలను కాన్వాయ్‌లో చేర్చారు. ముఖ్యమంత్రుల బహిరంగ సభలు, సమావేశాలకు వందలమంది పోలీసులను నియమిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులకు అదనపు భద్రత అవసరమయ్యేది. ఇప్పుడు నక్సలైట్లు దాదాపుగా అంతరించిపోయారని కేంద్రమే ప్రకటించింది. అయినా భద్రతను కుదించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు ఆదర్శమని చెప్పాల్సిందే. హంగూ ఆర్భాటంలో ఆయన ముందుంటారు. ఆయిల్ సంక్షోభంతో ప్రధాని మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులు తాము వినియోగించే వాహనాల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ అడుగు ముందుకేసి మరింత జాగ్రత్తలు చేపట్టారు. మహానాడును సైతం వర్చువల్‌గా నిర్వహించాలని నిర్ణయించారు. ఏకంగా మంత్రివర్గ సమావేశంలోనే పొదుపు చర్యలపై చర్చలు జరిపారు. అయితే తమ కార్యక్రమాల్లో పొదుపు పాటించి, దుబారా ఖర్చులు తగ్గించుకోగలిగితే మంచిదే. కానీ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలలో దుబారా సర్వసాధారణం అయింది. ముఖ్యమంత్రులు పాల్గొనే కార్యక్రమాలకు హంగూ ఆర్భాటం పెరిగింది. దుబారా అని ఆలోచించకుండా మన సొమ్ము కాదు కదా అని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తుంటారు. ఖర్చుల నియంత్రణ, పొదుపు అనేది ప్రజలకు ఆదర్శంగా ఉండాలన్నది కనిపించడం లేదు. మితిమీరిన ఖర్చులతో రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టేసారు. జగన్ ఉండగా అంతకు మించి అన్నట్లుగా డబ్బులను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. విశాఖలో అత్యాధునిక గెస్ట్ హౌజ్‌లు కట్టుకున్నారు. ఇప్పటికీ ఎక్కడికి వెళ్లినా మందీ మార్బలంతో పాటు, భారీ కాన్వాయ్‌లతో వెళుతుంటారు. ఇలా అప్పులు కావడానికి పాలకులు తీరు కారణం. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినా సంక్షేమ పథకాలతో వారిని నిర్వీర్యులను చేస్తున్నారు. రూపాయికే కిలో బియ్యం, ఉచిత సిలిండర్, ఉచిత కరెంట్, ఉచితంగా చీరలువంటి సంక్షేమ పథకాల అవసరమా అని ఆలోచించడం లేదు. ఉత్పాదక సాధించి, ప్రజలను స్వయం సమృద్ధి వైపు నడిపించాల్సింది పోయి అనుత్పాదక వ్యయం వైపు దేశంతో పాటు ప్రజలను మళ్లించడం ఏ తరహా అభివృద్ధి అన్నది పాలకులు చెప్పాలి. ప్రభుత్వాలు లక్షల కోట్ల అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఎందుకో ప్రజలకు జవాబు ఇవ్వాలి. బడా పారిశ్రామికవేత్తలు అప్పులు ఎగవేస్తున్నా ఎందుకు చోద్యం చూస్తున్నారో చెప్పాలి. ఇవన్నీ సవరించుకో నంతవరకు దేశంలో అప్పులమీద ఆధారపడాల్సిందే. పాలకుల తీరు మారాలి. ప్రజలతీరూ మారాలి. కాన్వాయ్‌లలో కార్లు తగ్గించడం కాదు అని గుర్తించాలి. అప్పలుఉ చేయడం, దేశాన్ని అధోగతి పాలు చేయకుండా పాలన చేయడం అలవాటు చేసుకుంటే మంచిది.

## బండి సంజయ్ రాజీనామా కోరుతూ ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ నేతలపై బీజేపీ శ్రేణులు దాడికి దిగాయి. ఈ ఘటనలో పలువురు బీఆర్ఎస్ నేతలు గాయపడ్డారు. బీజేపీ శ్రేణులు దాడికి పాల్పడినప్పటికీ బీఆర్ఎస్ నేతలు నిరసనలు ఆపలేదు. బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ క్రమంలో ఉద్రిక్తతలు తలెత్తడంతో జిల్లా ఎస్పీ మహేశ్ బి గితే, డీఎస్పీ నాగేంద్రచారి బీజేపీ నేతలను అడ్డుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక బీఆర్ఎస్ నేతలను సముదాయించి పంపించారు.



### నక్సల్స్ రహిత రాష్ట్రంగా

# తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తావించారు. ఈ సందర్భంగా తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్, రాష్ట్ర భద్రతా సలహాదారు,మాజీ డిజిపి బి.శివధర్ రెడ్డి, డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్ / గ్రేహౌండ్స్) అనిల్ కుమార్, మల్కాజ్‌గిరి కమిషనర్ / మాజీ ఎస్ఐబీ ఐజీపీ సుమతితో పాటు ఆమె నేతృత్వంలోని ఎస్ఐబీ బృందాన్ని అమిత్ షా సత్కరించి, వారి విశేష సేవలను అభినందించారు. ఈ సందర్భంగా బస్తర్ ప్రాంతాన్ని నక్సల్స్ రహితంగా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ ఇప్పుడు నక్సలిజం మహమ్మారి నుంచి విముక్తి పొందిందని, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటంలో ఇదొక చారిత్రాత్మక మైలురాయి అని ఆయన కొనియాడారు. 1970వ దశకం నుంచి 31 మార్చి 2026 వరకు దాదాపు మూడు తరాల పాటు దేశ ప్రజలు నక్సలిజం అనే ఒక పీడకలను చవిచూశారని అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర రక్తపాతం, అభివృద్ధి నిలిచిపోవడం, యువత భవిష్యత్తు అంధకారమవ్వడం వంటి పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. నక్సలిజం నిర్మూలన పోరాటంలో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన జవాన్లు ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాల వల్లే నేడు ఈ విజయం సాధ్యమైందని హోం మంత్రి అన్నారు. క్సలిజం కేవలం ఒక ప్రాంతానికి పరిమితమైన సమస్య కాదని, తన



హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. జనవరి 2024లో ఒక అంతర్గత సమావేశంలో 31 మార్చి 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని తాము కాలపరిమితిని నిర్దేశిరచుకున్నట్లు వెల్లడించారు.మేం ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు చాలామంది ప్రైవేట్ చర్చల్లో ఇది సాధ్యం కాదంటూ సందేహాలు వ్యక్తం చేశారు. కానీ మేం స్పష్టమైన ప్రణాళికతో, పక్కా వ్యూహంతో ముందుకు సాగాం. మా దంతేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ రోజు సొంత రాష్ట్రమైన గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా దీనిపై ఆందోళన ఉండేదన్నారు.క జీవిత కాలంలో సాధించలేమనుకున్న అసాధ్యమైన లక్ష్యాన్ని, భద్రతా దళాల సమన్వయం మరియు పట్టుదలతో సాకారం చేశామని అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, భద్రతా దళాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### కొలువుదీరిన

# కేరళం



మొదటిపేజీ తరువాయి..

స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్



(యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉ ంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు ఇచ్చారు.

కేరళలోనూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.

కేరళం ముఖ్యమంత్రిగా సోమవారంనాడు ప్రమాణస్వీకారం చేసిన వీడి సతీశన్ తొలి క్యాబినెట్ సమావేశంలోనే కీలక సంక్షేమ, పాలనా సంబంధిత నిర్ణయాలను ప్రకటించారు. జూన్ 15వ తేదీ నుంచి మహిళలకు కేఎస్ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్టు ప్రకటించారు. ఉద్యోగాలు చేసే మహిళలు, విద్యార్థినులు, రోజువారీ ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయనున్నట్టు కూడా ప్రకటించారు. వృద్ధతరం పెరుగుతుండటం, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సీనియర్ సిటిజన్ల హెల్త్‌కేర్, సామాజిక భద్రత, పునరావాసం, సంక్షేమ పథకాలను ఈ ప్రత్యేక శాఖ సమన్వయం చేస్తుందని చెప్పారు. ఆశావర్కర్ల గౌరవ వేతనాన్ని రూ.3,000కు పెంచుతున్నట్టు కూడా ముఖ్యమంత్రి సతీశన్ ప్రకటించారు. కేరళం హెల్త్‌కేర్ సిస్టంలో ఆశా వర్కర్లు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. వర్కర్లు, హెల్పర్లకు రూ.1,000 చొప్పున వేతనం పెంచుతున్నామని, పాఠశాలల్లో వంటపనులు చేస్తున్న వారు, సహాయక సిబ్బంది, ప్రీ-ప్రైమరీ టీచర్లకు అదనంగా రూ.1,000 వేతనం పెంచుతున్నామని చెప్పారు. 2023 నవ కేరళం యాత్ర సందర్భంగా యువజన కాంగ్రెస్ నేతలపై జరిగిన దాడులపై ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం సతీశన్ ప్రకటించారు. ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధించేందుకు, జవాబుదారీతనాన్ని పాదుకొలిపేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రాన్ని త్వరలోనే విడుదల చేస్తామని, రుణాలు, వ్యయం, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై పారదర్శకతకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

### బండి భగీరథ్‌పై

# అదనపు సెక్షన్లు



మొదటిపేజీ తరువాయి..

నెల 8న బాధితురాలైన మైనర్‌పై లైంగిక వేధింపులు జరిగాయంటూ ఆమె తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లినప్పుడు.. పోలీసులు హైడ్రామా మధ్య సెక్షన్ 74, 75 అఫ్ బీఎన్ఎస్, సెక్షన్ 11 రెడ్ విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్ 2012 మేరకు కేసులు నమోదు చేశారు. ఆ తరువాత బాధితురాలి నుంచి మహిళా అధికారులు వాంగ్మూలం తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు బాధితురాలు నిజం చెప్పకుండా ఉండేలా ఒత్తిళ్లు తెచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో అన్ని వైపుల నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగడంతో.. ప్రభుత్వం సోమవారం కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్‌ను ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించింది. వెంటనే దర్యాప్తును చేపట్టిన రితిరాజ్ సోమవారం సాయంత్రం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఘటన గురించి ఆరా తీశారు. అప్పటికే పోలీసులు బాధితురాలి నుంచి తీసుకున్న వాంగూల్మాన్ని పరిశీలించారు. అందులో స్పష్టత లేకపోవడంతో మరింత లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం నేరుగా బాధితురాలిని కలిసి జరిగిన విషయం తెలుసుకున్నారు. పోక్సో కేసు దర్యాప్తులో మహిళా అధికారులు ఫ్రెండ్లీ వాతావరణంలో బాధితురాలి నుంచి జరిగిన ఘటనకు సంబంధించిన అంశాలను సేకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే రితిరాజ్ నేరుగా బాధితురాలి ఇంటికి వెళ్లి ఆమెతో చాలాసేపు మాట్లాడినట్టు తెలిసింది. బాధితురాలు చెప్పిన విషయాలకు పోలీసులు కేసు నమోదు చేసిన సెక్షన్లకు పొంతన లేని విషయాన్ని ఆమె గుర్తించారు. బాధితురాలు చేసిన ఆరోపణలు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1), 6ల పరిధిలోకి వస్తాయి. బాధితురాలిపై పలుమార్లు లైంగికదాడి జరిగినట్టు ఆరోపణలుంటే ఈ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని చట్టం సూచిస్తున్నది. బాధితురాలు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా జరిగిన నేరం అత్యంత తీవ్రమైనదని గ్రహించిన డీసీపీ ఆ మేరకు కేసులో సెక్షన్లను అలర్ట్ చేయించారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1) రెడ్ విత్ 6ను జోడించారు. సెక్షన్ల ప్రకారం నేరం రుజువైతే.. నిందితుడికి 20 ఏండ్లకు తగ్గకుండా జైలు శిక్ష లేదా జీవిత ఖైదు విధించే అవకాశాలున్నాయి.

## ఈ-గవర్నేన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

మొదటిపేజీ తరువాయి..

కేబినెట్ సెక్రెటరీ డాక్టర్ టివి సోమనాథన్ ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలను ఆదేశించారు. సోమవారం కేంద్ర కేబినెట్ సెక్రెటరీ తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఆయా రాష్ట్రాల్లో ఉన్న నిబంధనల మేరకు ప్రజలకు సరళతరమైన,మెరుగైన ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రయత్నించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని వివరించారు. ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన పౌర సేవలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు వివిధ విభాగాల వారీగా ఆన్ లైన్ లో డ్యాష్ బోర్డుల ద్వారా తెలియజేస్తున్నామన్నారు. మున్సిపల్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, ఎనర్జీ, రెవెన్యూ తదితర శాఖల్లో ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. కేబినెట్ సెక్రెటరీ సిఎస్ కె.రామకృష్ణారావును ఈ-గవర్నెన్స్ విధానంపై అభినందించారు. తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూడా అధ్యయనం చేసి ప్రజలకు ఎలాంటి ఆర్థికభారం, ఇతర ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ నవీన్ మిట్టల్, ముఖ్యకార్యదర్శి యోగితారాణా, శికాగోయల్, సెక్రెటరీలు రఘునందన్ రావు, ఇ.శ్రీధర్, అనితా రామచంద్రన్, హౌసింగ్ ఎం.డి వి.పి. గౌతం, సెర్పు సిఇఒ దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో అంతర్జాతీయ మ్యూజియం డే వేడుకలు

మొదటిపేజీ తరువాయి..

శాఖ స్పెషల్ సెక్రటరీ కమ్ డైరెక్టర్ సంతోష్ బి.ఎమ్., హాజరయ్యారు. ఈ సందర్భంగా నెహ్రూ శతజయంతి ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన కుమ్రం భీమ్, సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశంలోని ప్రతి రాష్ట్రంలో సాధారణంగా ఒక్క గిరిజన మ్యూజియం మాత్రమే ఉండగా, తెలంగాణ రాష్ట్రంలో ఆరు గిరిజన మ్యూజియంలు ఏర్పాటుచేయడం గర్వకారణమని పేర్కొన్నారు. వేగంగా మారుతున్న ఆధునిక సమాజంలో గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, విలువలు తదితర వారసత్వ సంపదను భావితరాలకు పరిచయం చేసే ప్రధాన వేదికలుగా మ్యూజియంలు నిలుస్తాయని అన్నారు. అలాగే కుమ్రం భీమ్, రాంజీ గోండ్ వంటి గిరిజన వీరులు ప్రజల హక్కులు, స్వేచ్ఛ, స్వాభిమానాల కోసం చేసిన పోరాటాలు, త్యాగాలు తదితర చారిత్రక అంశాలను యువతకు తెలియజేయడంలో గిరిజన మ్యూజియంలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థులు, యువత ఆసక్తిగా నేర్చుకునే విధంగా గిరిజన మ్యూజియం లను ఇంటరాక్టివ్, డిజిటల్ మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే నవంబర్ 15 నాటికి రాంజీ గోండ్ స్మారక గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియంను అత్యాధునిక హంగులతో పూర్తి చేసి, ప్రధానమంత్రిని ఆహ్వానించి ఆవిష్కరించేలా చర్యలు చేపడుతు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ సముజ్వల, మ్యూజియం క్యురేటర్ సత్యనారాయణతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

మృతిచెందగా, మరో 25 మందికి పైగా గాయపడ్డారు. సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రక్కును వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొట్టింది. కంటైనర్ ఢీకొన్న తీవ్రతకు వాహనం పూర్తిగా దెబ్బతింది. ఘటనాస్థలిలోనే పదిమందికి పైగా మృతిచెందారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంతో హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగగా, పోలీసులు వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

## అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉద్యోగిని పరామర్శించిన ఏఐటీయూసీ నాయకులు



**మంచిర్యాల, 18, మే (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని క్వాలిటీ డిపార్ట్మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్ (క్లర్క్)గా విధులు నిర్వహిస్తున్న కురుమిళ్ళ లక్ష్మణ్ గుండె సంబంధిత సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌ను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెబుతూ త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే వైద్య చికిత్సకు సంబంధించిన ఎలాంటి అవసరాలు వచ్చినా సంఘం తరపున సంపూర్ణ సహకారం, అండదండలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.కే. బాజీ సైదా, జీఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, సురేష్, మినిస్ట్రియల్ వింగ్ నాయకులు రాజశేఖర్, కట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలి


**ఈపీఎఫ్, ఈఎస్ఐ నిధులు జమ చేయని ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి**



**మంచిర్యాల, 18, మే (ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి, వారి సమస్యలను పరిష్కరిం చాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల ఇంచార్జి సత్యంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీఎంఈ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఏజెన్సీలను సంప్రదించినప్పుడల్లా "రేపు-మాపు" అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప సమస్యలు పరిష్కరించడం లేదని విమర్శించారు. దీంతో ఉద్యోగులు అప్పులపాలు కావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కొన్ని ఏజెన్సీలు ఉద్యోగుల ఈపీఎఫ్ నిధులను సక్రమంగా జమ చేయకపోవడంతో పాటు ఈఎస్ఐ కార్డులు, గుర్తింపు కార్డులు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించడంతో పాటు ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు ఉద్యోగుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీస వేతనం రూ.26 వేల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ డబ్బులు జమ చేయని ఏజెన్సీలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుని ఉద్యోగులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ పూర్తి వివరాలు తెలియజేయాలని, ప్రతి నెల పే స్లిప్‌లు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, డ్రెస్ కోడ్, అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వినేశ్, దీపక్, సంజీవ్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారమే చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 18, మే (ప్రజా జ్యోతి) :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచించారు. మంచిర్యాల జిల్లాలోని భీమారం మండలం పోలంపల్లి, భీమారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం కలెక్టర్ సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లిస్తూ రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు వెంటనే తరలించాలని ఆదేశించారు. అనంతరం భీమారం మండలం అంకుశపూర్, నస్పూర్ మండల కేంద్రంలోని రైస్ మిల్లులను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళతో కలిసి కలెక్టర్ సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని సూచించారు. రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, అవసరానికి అనుగుణంగా హమాలీల సంఖ్య పెంచుకోవాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూరుస్తామని పేర్కొన్నారు. రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఎవరైనా సరే, బండి సంజయ్ పైన

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే యుద్ధం చేస్తా

- సొంత పార్టీ వారైనా సరే బీజేపీని కించపరిచేలా మాట్లాడితే ఉపేక్షించేదిలేదు – నాయకుడి కొరకు బీజేపీని బంధనం చేస్తే ఊరుకోం
- సిద్ధాంతం కోసం, నమ్మిన ధర్మం కోసం పని చేసే కార్యకర్తల పైన మీ పెత్తనాలను మేం సహించం



**మామడ మే 19 (ప్రజా జ్యోతి) :** ఇటీవలే బండి సంజయ్ కొడుకు పై జరుగుతున్న పో క్సోకేసు వైఖరి పై ఇతర పార్టీలకు చెందిన నేతలకు, బిజెపిపై పిచ్చి కూతలు కూసే వారు ఎవరైనా సరే పద్ధతి దాటితే యుద్ధమే అంటున్న సీనియర్ బీజేపీ యువ నాయకుడు ఎలిగేటి వంశీకృష్ణ నేత.

**రండి .... బండి సంజయ్ గురించి మీకు వివరిస్తాను ...! ఎలిగేటి వంశీ కృష్ణ నేత :**

**బండి సంజయ్ సామాన్యుడి నుంచి పార్టీ చీఫ్‌గా.. ఎలా సాధ్యమైంది?**

నలభై ఏడేళ్ల ఓ సామాన్యుడు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా రాజకీయాల్లో ఎదిగాడు. కార్పొరేటర్ స్థాయి నుంచి ఎంపీ స్థాయికి చేరుకున్నాడు. ఇప్పుడు ఏకంగా జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యాడు. అనేక మంది సీనియర్లను తోసిరాజని ఆ పదవి దక్కించుకున్నాడు. ఆయనే బండి సంజయ్ కుమార్.. ఆయన పేరును ప్రకటించే వరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్‌ను నియమిస్తారని ఎవరూ ఊహించలేదు. లక్ష్మణ్, మురళీధర్ రావు, విద్యాసాగర్ రావు లాంటి నాయకులు జాబితాలో ఉన్నా.. ధర్మపురి అరవింద్, డీకే అరుణ లాంటి నేతలు లాబీయింగ్ చేసినా బండి సంజయ్‌నే కీలక పదవి వరించింది. ఇది ఎలా సాధ్యమైంది? బండి సంజయ్ ప్రత్యేకతలేంటి?

**ఆయన జీవితం గురించి ఆసక్తికర వివరాలు...**

**స్వయం సేవక్ అనుభవం, కలుపుగోలుతనం...**

చిన్ననాటి నుంచి స్వయం సేవక్‌గా అలవాటైన క్రమశిక్షణ.. హిందూ ధర్మంపై విశ్వాసం.. విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర.. కరీంనగర్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్‌గా, మున్సిపల్ కార్పొరేటర్‌గా అందించిన సేవలు.. అవినీతికి దూరంగా ఉండటం..

రాజకీయంగా విమర్శలు చేయడమే తప్ప అన్ని పార్టీల వారితోనూ వ్యక్తిగతంగా కలుపుగోలుగా ఉండటం.. స్థూలంగా బండి సంజయ్ ప్రస్థానమిది. ఉమ్మడి కుటుంబం తనకు మరింత బలాన్నిచ్చిందని ఆయన గర్వంగా చెబుతారు. గతంలో 'సాక్షి' ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన తన రాజకీయ జీవితానికి సంబంధించి ఆసక్తికర వివరాలు వెల్లడించారు.

**సామాన్య మధ్య తరగతి కుటుంబం నుంచి.. :** బండి సంజయ్ కుమార్‌ది సామాన్య మధ్య తరగతి కుటుంబం. ఆయన తండ్రి బండి నర్సయ్య ప్రభుత్వ టీచర్‌గా పనిచేసేవారు. అయితే.. ఎక్కువ కాలం డిప్యుటేషన్ మీద జిల్లా పరిషత్‌లో విధులు నిర్వహించారు. పదవీ విరమణ చేసిన తర్వాత కూడా ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేసేవారు. 25 ఏళ్ల కిందట ప్రమాదవశాత్తూ ఇంటిపైన ట్యాంక్ కూలి ఆయన మరణించారు. అమ్మ శకుంతల గృహిణి. బండి సంజయ్ తల్లిదండ్రులకు నలుగురు సంతానం. ఇద్దరు అన్నలు, ఒక అక్క తర్వాత ఇంట్లో అందరికంటే చిన్నవాడు ఆయనే. బండి సంజయ్ కుటుంబం ఎక్కువ కాలం కరీంనగర్ కాపువాడలో నివసించేది. ఆ తర్వాత జ్యోతినగర్‌కు షిఫ్ట్ అయ్యారు. బండి సంజయ్ భార్య అపర్ణ ఎస్‌బీఐ ఉద్యోగినిగా పనిచేస్తున్నారు.

**అద్వానీ రథయాత్రలో ఇంఛార్జ్‌గా...** 1996లో బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ సురాజ్ రథయాత్ర చేపట్టారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలను చుట్టివచ్చిన ఆయన.. కరీంనగర్ యాత్రకు వచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ వేకువజామునే చౌరస్తాలో జెండాలు కడుతుంటే నాటి మెట్‌పల్లి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు చూసి చలించిపోయారు. మరుసటి రోజు రథయాత్ర సందర్భంగా జరిగిన సభలో అద్వానీకి గంట గంటకు టీ ఇప్పించే పని అప్పగించారు. తర్వాత వెంకయ్యనాయుడు ద్వారా సిఫార్సు చేసి ఆయణ్ని అద్వానీ రథయాత్ర వాహన శ్రేణికి ఇన్‌చార్జిగా నియమించారు. ఇది బండి సంజయ్ జీవితాన్ని పూర్తిగా మలుపుతిప్పింది.

**మలుపు తిప్పిన ఢిల్లీ లైఫ్.. :** బండి సంజయ్ తల్లిదండ్రులు కరీంనగర్ కాపువాడలో ఉన్నప్పుడు ఆయణ్ని ఒకటో తరగతిలో సరస్వతి శిశు మందిర్‌లో చేర్పించారు. శిశుమందిర్ నుంచే ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం ఏర్పడింది. రోజూ శాఖకు వెళ్లేవారు. ఆర్ఎస్ఎస్‌లో ఘటన్ నాయక్‌గా, ముఖ్య శిక్షక్‌గా ప్రాథమిక విద్యా స్థాయిలోనే పనిచేశారు. సరస్వతి శిశుమందిర్ ద్వారా తనకు విద్యతో పాటు క్రమశిక్షణ అలవడిందని ఆయన చెబుతారు. తనకు నాయకత్వ లక్షణాలను ఆర్ఎస్ఎస్ నేర్పిందని.. ఇప్పటికీ స్వయక్ సేవక్‌ని అని చెప్పుకోవడానికి గర్వపడతానని బండి సంజయ్ ఓ సందర్భంలో చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో అద్వానీ రథయాత్ర నిలిచిపోవడంతో బండి సంజయ్‌ను ఢిల్లీ సెంట్రల్ ఆఫీస్‌లో సహాయక్‌గా పంపించారు. ఇది మరో మలుపు తిప్పింది. సెంట్రల్ ఆఫీసులో ఉండి అద్వానీకి,వెంకయ్యనాయుడుకు సేవలు చేశారు. ఈ సమయంలో వారి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నానని బండి సంజయ్ చెబుతారు.

**బొట్టు తెచ్చిన తిప్పలు.. అయినా ఇప్పటికీ అదే ప్రత్యేకత :**

హిందూ ధర్మాన్ని అనుసరించే బండి సంజయ్‌కి..

చిన్ననాటి నుంచే తన నుదిటిపై కుంకుమ బొట్టును ధరించడం అలవాటు. అలా బొట్టు పెట్టుకోవడం వల్ల కొన్ని విద్యా సంస్థల్లో అనుమతి నిరాకరించారని ఆయన చెప్పారు. అలాగని.. తన పద్ధతి మార్చుకోలేదని ఆయన గర్వంగా చెబుతారు. రెండుసార్లు కరీంనగర్ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన బండి సంజయ్.. భారీ మెజారిటీతో కరీంనగర్ ఎంపీగా గెలవడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. నిత్యం ప్రజలతో మమేకమవడం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే తన విజయానికి కారణమని ఆయన చెబుతారు.

**టీఆర్ఎస్ సీనియర్ నేతపై భారీ మెజార్టీతో విజయం :**

1994లో 23 ఏళ్ల ప్రాయంలోనే బండి సంజయ్.. కరీంనగర్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్‌గా పోటీ చేసి విజయం సాధించారు. 2000 సంవత్సరంలో మారోసారి బ్యాంకు డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. 2005లో బీజేపీ నుంచి తొలిసారిగా కౌన్సిలర్‌గా గెలిచారు. 2010లో 48వ డివిజన్‌కు మరోసారి కార్పొరేటర్‌గా భారీ మెజారిటీతో గెలిచారు. 2014, 2018లలో కరీంనగర్ స్థానం నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసి.. టీఆర్ఎస్ సీనియర్ నేత బోయినపల్లి వినోద్ కుమార్‌పై గెలుపొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలందరికంటే ఎక్కువ మెజారిటీతో ఆయన గెలుపొందడం విశేషం.

## మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి








- మంత్రి జూపల్లి కృష్ణారావు
- మైనారిటీ విద్యా సంస్థల సమస్యలపై సమీక్ష
- గురుకులాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 18, (ప్రజాజ్యోతి) :** మైనారిటీల సంక్షేమం, వారి సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ మహమ్మద్ ఫహీముద్దిన్ ఖురేషి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, నిర్మల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు కూడా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, వసతి, పారిశుద్ధ్యం తదితర అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అలాగే స్థానికంగా మైనారిటీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో పలువురు ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై స్పందించిన మంత్రి, సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, డీఈవో భోజన్నతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి







- తెలంగాణ మారథాన్--ఫిజికల్ లిటరసీ కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 18, మే (ప్రజాజ్యోతి) :** ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అ న్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన తెలంగాణ మారథాన్--ఫిజికల్ లిటరసీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా క్రీడాధికార సంస్థ మైదానం వరకు నిర్వహించిన మారథాన్‌లో డీసీపీ భాస్కర్, గుడిపేట 13వ పటాలము కమాండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, ఏసీపీ ప్రకాష్ తదితర అధికారులు యువతీ యువకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశం యువ భారతదేశమని, దేశంలో యువ జనాభా అధికంగా ఉందని తెలిపారు. రాష్ట్ర, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యాయామం, యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు.

మాదక ద్రవ్యాలు, మద్యం వల్ల కలిగే అనర్థాలను గుర్తించి యువత వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. "నో టు డ్రగ్స్ -- యెస్ టు ఎక్సర్‌సైజ్" నినాదంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా శారీరక రుగ్మతలు, మానసిక ఆందోళనల నుంచి బయటపడవచ్చుని, అనారోగ్యాన్ని దూరం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, యువతీ యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న చెరువు-చర్యలు తీసుకోవాలని వినతి




**జన్నారం, మే (18) (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని పొనకల్ శివారు సర్వేనెంబర్ 374 లో ఉన్న ఊర చెరువును కబ్జా చేసుకుని అక్రమంగా ఇల్లులు నిర్మిస్తున్నారని, అంతేకాకుండా కొందరు నకిలీ పత్రాలు సృష్టించి భూమి అమ్ముకుంటున్నారని కావున ఊర చెరువును కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలకల్ గ్రామానికి చెందిన కొందరు సోమవారం రోజున మండల తహసిల్దార్ బక్కయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబ్జాకు గురైన ఊర చెరువులో పూడిక తీసి చెరును పునరుద్ధించాలని,అలా చేయడం వల్ల చుట్టుపక్కల గల బావులలో నీరు ఇంకా కుండా ఉంటుందని అన్నారు. కబ్జాకు గురైన ఊర చెరువు తహసిల్దార్ కార్యాలయానికి కొద్ది దూరంలో ఉన్నప్పటికీ అధికారులు ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గతంలో ఈ సర్వే నెంబర్ లో వృద్ధులకు కేటాయించిన భూమిని కూడా దళారులు అమ్ముకొని అట్టి స్థలంలో షెడ్లు కూడా వేసుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా కబ్జాకు గురైన ఊర చెరువును కాపాడి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందచేసిన వారిలో కైలాసం,ప్రభాకర్,రాజన్న,శ్రీను తదితరులు ఉన్నారు.

## బుగ్గారంలో వైద్య శిబిరం

**పాల్గొన్న హెచ్ ఈ ఓ పవర్ రవీందర్**



**నేరడిగొండ, మే 18 (ప్రజాజ్యోతి) :** మండలంలోని బుగ్గారం గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఆధ్వర్యంలో సోమవారం 'దాజుగా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెల్త్ ఆఫీసర్ (హెచ్‌ఈఓ) పవార్ రవీందర్, ఎస్‌సీఆర్‌పీ ప్రకాష్ సర్, వైద్యాధికారుల సూపర్‌వైజర్ సంతోష్ సర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలు మరియు చిన్న పిల్లల ఆరోగ్య విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ సౌందర్య, ఆశా కార్యకర్త కమల, అంగన్‌వాడీ టీచర్ కవితతో పాటు స్థానిక మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి సహాయం



**జన్నారం, మే 18 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం టీజీ పల్లె గ్రామానికి చెందిన కొట్టే వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి పూర్ణచంద్రావు (పీ.సీ.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం 50 కేజీల బియ్యన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ కుమార్ అందజేశారు. నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడానికి పిసిఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముదుగు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పౌండేషన్ సభ్యులు నోముల రాజ్ కుమార్, మున్వర్ అలీ ఖాన్, ఫజల్, వినయ్, దేవయ్య, శ్రీను, సాయి, మహేష్, శివలింగు, తిరుపతి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంక్ అప్రైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా గంగాధర్




**జన్నారం, మే 18 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర డిసిసి సహకార బ్యాంక్ అప్రైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా జన్నారం మండల కేంద్రానికి చెందిన శ్రీరాముల గంగాధర్ ను నియమిస్తూ ఆల్ బ్యాంక్ అప్రైజర్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, సెక్రటరీ రాఘవాచారిల చేతుల మీదుగా హైదరాబాద్ పోటీలో ఉన్న బీసీ సాధికారిక సంస్థ బీసీ భవన్లో జరిగిన సమావేశంలో నియామక పత్రాన్ని అందుకు న్నారు. రాష్ట్ర కార్యదర్శిగా శివకుమార్, కోశాధికారిగా ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కృష్ణమాచారి, ఆంజనే యులులను నియమించారు. ఈ సందర్భంగా శ్రీరాముల గంగాధర్ మాట్లాడుతూ డిసిసి బ్యాంక్ అప్రైజర్ల రాష్ట్ర అధ్యక్షుడుగా నన్ను నియమించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, అప్రైజర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని అఖిల భారత విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథం సన్మానించారు.

## నేతకాని మహర్ సేవ సంఘం భవన నిర్మాణానికి కోటి రూపాయల నిధులు

**ఎంపీ వంశీకృష్ణ, మంత్రి వివేక్‌కు సంఘం కృతజ్ఞతలు**



**మంచిర్యాల, 18, మే (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నేతకాని మహర్ సేవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేతకాని మహర్ సేవ సంఘం భవన నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి కోటి రూపాయలు మంజూరు చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంత్రి వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేసిన నాయకులకు నేతకాని మహర్ సేవ సంఘం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. గతంలో 50 లక్షలు, ప్రస్తుతం మరో 50 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ వంశీకృష్ణ నిరంతరం కృషి చేస్తున్నారని, రానున్న రోజుల్లో ఆయనకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రజలు అభివృద్ధికే పట్టం కడతారని దుర్గం స్వామి తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## - కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

వనపర్తి ప్రతినిధి, మే 18 (ప్రజాజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి



కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్య నాయక్, జెడ్పీ సీఈవో యాదయ్య ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి సంబంధిత ఫిర్యాదుదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తమ శాఖ పరిధిలో లేని ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించాలని, పెండింగ్‌లో ఉంచవద్దని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 40 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

# వినికిడి లోపం ఉన్న చిన్నారులకు వినికిడి పరికరాల పంపిణీ

మహబూబ్‌నగర్, మే 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : వినికిడి లోపం ఉన్న చిన్నారులు సమాజంలో ఇతర పిల్లలతో సమానంగా ఎదగడానికి ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలను అందిస్తోందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ఆర్‌బిఎస్‌కె,



డిఈఐసి అధికారులు గుర్తించిన 7 మంది వినికిడి లోపం ఉన్న చిన్నారులకు (బధిరులకు) జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ తన ఛాంబర్లో వినికిడి పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ఇలాంటి పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. చిన్నారులు సాధారణ పిల్లల మాదిరిగానే అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, జిల్లా వైద్య శాఖ అధికారి డా. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణ స్పందన

## – బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు : జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, మే 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని



జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన 26 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు పోలీసు శాఖపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి పోలీసు అధికారికి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. బాధితులకు వేగవంతమైన సేవలు అందించేందుకు అధికారులు స్పందనాత్మకంగా పనిచేయాలని సూచించారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా చిన్నంబావి 2 కే రన్.

## -యోగ, వాకింగ్‌తో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి : ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్

చిన్నంబావి మే 18 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల భాగంగా సోమవారం చిన్నంబావి మండల కేంద్రంలో భారీ స్థాయిలో 2కే రన్ నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి. ఎంపిడిఓ. సూర్ణ ఆదర్శ్ గౌడ్ ఆధ్వర్యంలో అధికారులతో పాటు మండల స్థాయి పంచాయతీ కార్యదర్శులు ,వివిధ శాఖల అధికారులు, అంగన్ వాడి టీచర్స్ తో కలిసి2 కే రన్ నిర్వహించి ఆరోగ్యంపై ఎంపీడీవో ఆదర్శ్



గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... శారీరక దృఢత్వానికి ప్రతిరోజు యోగతో పాటు రన్నింగ్, వాకింగ్ సాధన చేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఎంపీఓ రామస్వామి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు కంప్యూటర్ ఆపరేటర్ సంపంగి ఈశ్వర్ నరేష్ నాయుడు సర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రామ కార్యదర్శులు 108 సిబ్బంది, అంగన్ వాడి టీచర్స్,క్రీడాకారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధం

## - నల్ల చెరువులో వరద సహాయక చర్యల మాక్‌డ్రిల్

వనపర్తి ప్రతినిధి, మే 18 (ప్రజాజ్యోతి): భవిష్యత్తులో సంభవించే ఎలాంటి విపత్తులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. జాతీయ విపత్తు





నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) ఆదేశాలు, రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్‌ఎఫ్) సూచనల మేరకు సోమవారం వనపర్తి పట్టణంలోని నల్ల చెరువులో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. భారీ వరదలు సంభవించిన సమయంలో ప్రజలను ఎలా రక్షించాలి, అత్యవసర పరిస్థితుల్లో స్పందనా బృందాలు ఎలా పనిచేయాలనే అంశాలపై మాక్‌డ్రిల్ చేపట్టారు. వరదల కారణంగా చెరువులో చిక్కుకున్న ప్రజలను ఎస్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక, పోలీసు శాఖల బృందాలు సమన్వయంతో రక్షించే విధానాన్ని ప్రదర్శించాయి. బోటులు, లైఫ్ జాకెట్ల సాయంతో బాధితులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చి, ప్రథమ చికిత్స అందించి అంబులెన్సుల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలను ప్రత్యక్షంగా చూపించారు. మాక్‌డ్రిల్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు ఎస్పీ రాజేష్ మీనాతో కలిసి పరిశీలించి సహాయక చర్యల తీరును పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరద ముప్పు ఉన్న ఏడు ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. 10 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైతే నల్ల చెరువు ప్రాంతంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉండటంతో ఇక్కడ మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు. అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, నీటిపారుదల శాఖలతో పాటు ఇతర శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సంసిద్ధతను ప్రదర్శించాయని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, డీఎస్పీ గిరి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవల్లో భాగస్వామ్యం కావాలి

## - విస్తృత స్థాయిలో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు ప్రారంభం

మహబూబ్‌నగర్, మే 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించేందుకు విస్తృత స్థాయిలో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు. మే 15 నుండి జూన్ 15 వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం మహబూబ్‌నగర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో ప్రారంభించారు.
ఈ సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు హెన్రి డ్యూనాంట్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జె. సువర్ణ రాజ్ మొదటి సభ్యత్వాన్ని అందజేశారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు రెడ్ క్రాస్ సభ్యత్వాలు నమోదు చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా




ముందుకు వచ్చి సభ్యత్వం స్వీకరించి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఐఆర్‌సీఎస్ చైర్మన్ డా. ఎల్.ఎన్.ఏ. నటరాజ్, జిల్లా ఉపాధి అధికారి మైత్రి ప్రియా, కార్మిక శాఖ ఉప కమిషనర్ చంద్రశేఖర్, ఐఆర్‌సీఎస్ కోశాధికారి జగపతి రావు, మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీహరి, తిరుపతి రెడ్డి, డా. సి. బాబుల్ రెడ్డి, జేఆర్‌సీ కోఆర్డినేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

## - ప్రజావాణిలో 122 వినతుల స్వీకరణ

మహబూబ్‌నగర్, మే 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ప్రజావాణిలో అర్జిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా



కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను సావధానంగా విన్న జిల్లా కలెక్టర్, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజావాణిలో గృహ నిర్మాణం, విద్యుత్, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్, మున్సిపల్, జిల్లా సంక్షేమ శాఖ, భూ సర్వే రికార్డులు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, మిషన్ భగీరథ, మైనారిటీ సంక్షేమం, రోడ్డు రవాణా, బ్యాంకింగ్, పోలీస్, మైనింగ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, విద్య, వైద్యం, నీటిపారుదల తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 122 వినతులను అధికారులు నమోదు చేసుకున్నారు.
జనగణన పనులపై సమీక్ష
ప్రజావాణి అనంతరం జిల్లాలో జనగణన నిర్వహణకు సంబంధించి మండల తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓలతో జిల్లా కలెక్టర్ వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పలు మండలాల్లో హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ (హెచ్‌ఎల్‌బి) ప్రారంభంలో జాప్యం ఎందుకు జరుగుతోందని ఆమె ప్రశ్నించారు. ముఖ్యంగా హన్వాడ, కోయిలకొండ, జడ్చర్ల మండలాల్లో హెచ్‌ఎల్‌బి పనులు ఇంకా ప్రారంభం కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హెచ్‌ఎల్‌బి ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఆమె, తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్యూమరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. సాయంత్రంలోపు మండలాల వారీగా ఎన్ని హెచ్‌ఎల్‌బిలు ప్రారంభించారో, ఎన్ని పూర్తి చేశారో, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.
రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు పై పిలుపు
రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎం.పి.డి.ఓలు, తహసీల్దార్లు చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా ఎంప్లాయిమెంట్ వెబ్‌సైట్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్, ధరతి ఆభా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కేంద్ర ప్రభుత్వ పథకాలపై మే 18 నుంచి 25 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి ఛత్రు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డి.ఆర్.ఓ రామ్ రెడ్డి, జడ్‌పి సీఈఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి:ఎంపీ మల్లు రవి

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరాలి-బ్యాంకర్లు రుణ లక్ష్యాలు పూర్తి చేయాలి

గద్వాల మే18(ప్రజా జ్యోతి ప్రతినిధి): సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సంబంధిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించారు.సమావేశానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ,ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తి స్థాయిలో అమలు చేయకపోతే ఆశించిన ఫలితాలు రావని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు.వ్యవసాయం,అనుబంధ రంగాలు తదితర విభాగాల్లో బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.పీఎం సురక్ష బీమా యోజన,పీఎంఈజీపీ తదితర పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.వివిధ సంక్షేమ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న సీట్లను అర్హులైన విద్యార్థులతో భర్తీ చేయాలని సూచించారు.వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఏడాది నాటిన మొక్కల్లో ఎన్ని మొక్కలు జీవించి ఉన్నాయో నివేదిక సమర్పించాలని అధికారు






లను ఆదేశించారు.జోగులాంబ గద్వాల జిల్లాలో చేనేత కార్మికులు అధికంగా ఉన్నందున గద్వాల బ్రాండ్‌ను పరిరక్షించేందుకు మార్కెటింగ్ అవకాశాలను పెంచాలని పేర్కొన్నారు.వివిధ క్లస్టర్ల ద్వారా చేనేత కార్మికులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.అభివృద్ధి పనులకు మంజూరైన నిధులు సద్వినియోగం అయ్యేలా అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎంపీ పిలుపునిచ్చారు.సమావేశానికి గైర్హాజరైన పలువురు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు,గద్వాల,వడ్డేపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్లు జయలక్ష్మి ,మంజుల,అదనపు కలెక్టర్ నర్సింగరావు,డీఆర్‌డీఓ ముషాహిదా బేగం,దిశ కమిటీ సభ్యులు రాజు, గిరిబాబు,వివిధ శాఖల జిల్లా అధికారులు,బ్యాంకర్లు పాల్గొన్నారు.

# మహిళలు,నిరుద్యోగులు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి:ఎంపీ మల్లు రవి

గద్వాల మే 18(ప్రజా జ్యోతి ప్రతినిధి): మహిళలు,నిరుద్యోగ యువత యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా గద్వాలలో ఏర్పాటు చేసిన ఆర్‌ఎస్‌ఈటీఐ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్)ను సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌తో కలిసి ఎంపీ ప్రారంభించారు.పూజా కార్యక్రమాల అనంతరం శిక్షణ కేంద్రంలోని వివిధ విభాగాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ,యువతకు కుట్టుమిషన్‌తో పాటు పలు రంగాల్లో బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఇస్తున్నందున నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లతో పాటు కుట్టుమిషన్లు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.శిక్షణ పొందిన వారికి ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని చెప్పారు.ముద్ర,విశ్వకర్మ, పీఎంఈజీపీ వంటి పథకాల ద్వారా బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నందున యువత స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని సూచించారు.డెయిరీ,కోళ్ల ఫారంల వంటి రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని యువత ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు.మెప్మా,ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు అందుతున్నాయని, మహిళలు వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు.నిరుద్యోగ యువత ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్న యూబీఐ సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.గద్వాల,నాగర్‌కర్నూల్,వనపర్తి జిల్లాల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు కూడా యూబీఐ సహకరించిందని గుర్తుచేశారు.ఆర్‌ఎస్‌ఈటీఐ భవనాల నిర్మాణానికి జిల్లాల్లో ఎకరం చొప్పున భూమి కేటాయించామని,యూబీఐ ఉన్నతాధికారులు బడ్జెట్ మంజూరు చేస్తే ఆరు నెలల్లో నిర్మాణాలు పూర్తి చేసే అవకాశం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తుండడంతో ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణను ఆదర్శంగా తీసుకుంటున్నాయని,తెలంగాణ దేశానికే మోడల్ రాష్ట్రంగా నిలుస్తోందని ఎంపీ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,గతంలో ఉమ్మడి జిల్లాలకే పరిమితమైన ఆర్‌ఎస్‌ఈటీఐ శిక్షణ కార్యక్రమాలు ప్రస్తుతం కొత్త జిల్లాల్లో కూడా ప్రారంభించడం అభినందనీయమన్నారు.పదో తరగతి విద్యార్హత కలిగి 19 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న నిరుద్యోగులకు





టైలరింగ్,ఎలక్ట్రీషియన్,ఫోటోగ్రఫీ, ప్లంబింగ్ తదితర రంగాల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో కంప్యూటర్ ఆధారిత కోర్సులు కూడా ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.శిక్షణ కేంద్రంలో భోజన,వసతి సౌకర్యాలు కల్పిస్తున్నందున యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.శిక్షణ పూర్తిచేసుకున్న వారు ఇందిర మహిళా శక్తి,పీఎంఈజీపీ, ముద్ర,పీఎం ఇంటర్న్‌షిప్ వంటి పథకాల ద్వారా రుణాలు పొందుతూ స్వయం ఉపాధి సాధించవచ్చన్నారు.అనంతరం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో చింతలపేటలోని సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతిగృహంలో నిర్మించిన మరుగుదొడ్లను ఎంపీ,కలెక్టర్,ఇతర అతిథులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి,కౌన్సిలర్ నరసింహులు,అదనపు కలెక్టర్ నర్సింగరావు,డీఆర్‌డీఓ ముషాహిదా బేగం,యూబీఐ హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు,మహబూబ్‌నగర్ రీజినల్ హెడ్ వెంకటేశ్వర్లు,డిప్యూటీ హెడ్ మురళీకృష్ణ,డీఈవో విజయలక్ష్మి ,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత,ఎల్డీఎం శ్రీనివాసరావు,ఆర్‌ఎస్‌ఈటీఐ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకాన్ టాక్టుఫుల్ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : మే 18(ప్రజా జ్యోతి) తిమ్మాజిపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఐకాన్ టాక్ట్‌ఫుల్ పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని,విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలు,ఆధునిక






తరగతులను, మౌలిక వసతులను పరిశీలించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,నాణ్యమైన విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు మారుతుందని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా పట్టణ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో ఇటువంటి విద్యా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని, ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా,క్రమశిక్షణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు,సాంకేతిక పరిజ్ఞానం కూడా అలవర్చుకోవాలని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తుందని, ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు కలిసి విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ వివేక్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య,బహదూర్ శ్రీనివాస్,లక్ష్మి నారాయణ,ప్రజాప్రతినిధులు,సంస్థ నిర్వాహకులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు,పార్టీ నాయకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మెడికల్ షాపుల బంద్

**- ప్రజారోగ్య పరిరక్షణ కోసమే ఆందోళన**

**- కెమిస్టుల సంఘాలు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 18, (ప్రజాజ్యోతి) :** అక్రమ ఈ-ఫార్మసీలు, కార్పొరేట్ సంస్థల భారీ రాయితీలు చిన్న మెడికల్ షాపుల మనుగడను దెబ్బతీస్తున్నాయని ఆరోపిస్తూ ఈ నెల 20న దేశవ్యాప్తంగా ఒక్కరోజు మెడికల్ షాపుల బంద్ నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రకటించింది. ఆల్ ఇండియా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ సంఘం, తెలంగాణ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ సంఘం పిలుపు మేరకు ఈ బంద్ చేపడుతున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది మెడికల్ వ్యాపారులు ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతున్నారని సంఘం పేర్కొంది. ఈ-ఫార్మసీల ద్వారా సరైన ధృవీకరణ లేకుండా మందుల విక్రయాలు జరుగుతున్నాయని, ఒకే వైద్యుల చీటీని పలుమార్లు ఉపయోగించే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. యాంటీబయోటిక్స్, అలవాటు చేసే మందులు నియంత్రణ లేకుండా విక్రయించడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించింది.కోవిడ్ సమయంలో తీసుకొచ్చిన తాత్కాలిక నిబంధనలను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఈ-ఫార్మసీలకు అనుకూలంగా ఉన్న నోటిఫికేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. కార్పొరేట్ సంస్థల అనైతిక రాయితీలను అరికట్టి చిన్న మెడికల్ షాపులకు సమాన అవకాశాలు కల్పించాలని కోరింది.ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే నిరవధిక ఆందోళనకు దిగాల్సి వస్తుందని సంఘం నాయకులు ఆర్. శ్రీనివాస్, ఎం. మధుకర్ రావు, పి. శ్రీనివాస్ తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న జిల్లా కలెక్టర్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలతో డోలు వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో పూజారులు,అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

**- తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఏర్పాటుపై హర్షం**

**- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు**



**మల్హర్, మే 18 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం పట్ల మండల కేంద్రమైన తాడిచెర్లలో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారుల గుర్తింపుకు ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం చారిత్రాత్మకం అని అన్నారు. సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచెర్లలో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి టియూఎఫ్ ఫోరం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. దశాబ్దాల తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను గుర్తించి, వారి సంక్షేమం కోసం ఉన్నత స్థాయి కమిటీని నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి, ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యమకారుల ఉన్నత స్థాయి కమిటీ చైర్మన్‌గా నియమితులైన సీనియర్ నేత కె. కేశవరావుతో పాటు కమిటీ సభ్యులుగా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డిలకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జీవో నెంబర్ 679 ద్వారా ఏర్పాటైన కేకే కమిటీ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి దోహదపడి నిజమైన ఉద్యమకారులందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో గత 9 ఏళ్లుగా చేసిన నిరంతర పోరాటాలు, అనేక వినతుల ఫలితంగానే ఈ కమిటీ ఏర్పాటైందని, అందుకు టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, ఉద్యమ కారులు చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, కోండ్ర సారయ్య, కోట చంద్రమౌళి, బడితల వెంకటస్వామి, గడ్డం లచ్చయ్య, కోట నవీన్, గణేష్, జునగరి పద్మ, మేకల కళ, వసంత, యశోద, విజయ తదితరులు పాల్గొన్నారు.

# 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్

**మల్హర్ మండల డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ కమిటీ**



**మల్హర్, మే 18 ప్రజాజ్యోతి :** ఆన్‌లైన్ ద్వారా డ్రగ్స్ విక్రయాలను తక్షణమే నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తేదీ బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టే మెడికల్ షాపుల బంద్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల డ్రగిస్ట్ అండ్ కెమిస్ట్ కమిటీ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు స్థానిక ఎస్సై-2 రాజన్, తహసీల్దార్‌కు కమిటీ ప్రతినిధులు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల నార్కోటిక్ డ్రగ్స్ (మత్తు మందులు) సరఫరా విచ్చలవిడిగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మే 20న మల్హర్ మండలంలోని అన్ని మెడికల్ షాపులను పూర్తిగా మూసివేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ బంద్‌కు మండల ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రజలు ఒక రోజు ముందుగానే తమకు కావలసిన మందులను కొనుగోలు చేసి పెట్టుకోవాలని కమిటీ విజ్ఞప్తి చేసింది.

# ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి..!

- డీఆర్డీఓ కెనాగపద్మజ
- గవిచర్ల షాపూర్ మొంద్రాయి ముమ్మిడివరం గ్రామాల్లో ఉపాధి హామీ పనుల పరిశీలన
- ముమ్మిడివరం నర్సరీ నిర్వహణపై అసంతృప్తి







**సంగెం, మే 18 (ప్రజాజ్యోతి) :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత,నాణ్యత అత్యంత ముఖ్యమని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీఓ) కె.నాగపద్మజ స్పష్టం చేశారు. సోమవారం ఆమె సంగెం మండలంలో మెరుపు తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని గవిచర్ల, షాపూర్ ,మరియు మొంద్రాయి గ్రామాలలో ప్రస్తుతం జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (MGNREGS) పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో నేరుగా మాట్లాడి,వారికి అందుతున్న వేతనాలు, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మస్టర్ రోల్స్ (హాజరు పట్టికలు),పని కొలతలను నిశితంగా తనిఖీ చేశారు.వేసవి తీవ్రత దృష్ట్యా ఉపాధి పనులు జరిగే చోట కూలీలకు తప్పనిసరిగా తాగునీరు,నీడ వంటి కనీస సదుపాయాలు కల్పించాలని,నిబంధనల ప్రకారం పనులు జరిగేలా చూడాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.అనంతరం ముమ్మిడివరం గ్రామంలోని ప్రభుత్వ నర్సరీని డీఆర్డీఓ నాగపద్మజ సందర్శించారు.నర్సరీలో పెరుగుతున్న వివిధ రకాల మొక్కల నాణ్యతను,స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.రాబోయే పచ్చదనం (హరితహారం) కార్యక్రమాలకు నిర్దేశిత లక్ష్యాల మేరకు నాణ్యమైన మొక్కలను సిద్ధం చేయాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ క్షేత్రస్థాయి తనిఖీల్లో మండల పరిషత్ అధికారులు ఉపాధి హామీ సహాయ నిధుల అధికారి,టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు,మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో మాక్ డ్రిల్







- సహాయక చర్యల పర్యవేక్షణ
- అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 18, (ప్రజా జ్యోతి) :** మాక్ డ్రిల్ సందర్భంగా సమ్మయనగర్, వివేక్‌నగర్, ప్రగతి నగర్, టీఎన్జీవోస్ కాలనీ తదితర ముంపు ప్రాంతాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. భారీ వర్షాలు, వరదల ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వైరల్ జ్వరాలు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు సూచించారు. పునరావాస కేంద్రాల్లో 24 గంటల వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య బృందాలు సిద్ధంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అంబులెన్స్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్డీఆర్ఎఫ్, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖలతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. మాక్ డ్రిల్ ద్వారా విపత్తు సమయంలో శాఖల మధ్య సమన్వయం, స్పందన విధానం, ప్రజల తరలింపు ప్రక్రియపై అధికారులకు ప్రాయోగిక అవగాహన కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

# వ్యాయామాలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం

## మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, ఓర్పు, సహనం పెంపు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 18 (ప్రజాజ్యోతి) :** 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడల వారోత్సవాల సందర్భంగా జిల్లాయువజన,క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి నుండి ధర్మకంచ స్టేడియం వరకు నిర్వహించిన 2కే రన్ ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ రోజూ వాకింగ్, రన్నింగ్ ప్రక్రియ. మన శారీరక ఓర్పును, మానసిక దృఢత్వాన్ని పరీక్షించే ఒక గొప్ప క్రీడాంశమని తెలిపారు. స్ట్రాటజీ, వేగం, ఎనర్జీని ఎలా బ్యాలెన్స్ చేసుకోవాలో తెలుసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు మనకు చాలా ఉపయోగమని...అలాగే మనలో క్రమశిక్షణ, ఓర్పును పెంపొందుతాయన్నారు. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించి, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడమే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గించి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ధర్మకంచ మినీ స్టేడియం వరకు సాగిన ఈ రన్ అనంతరం ఆరోగ్యానికి అవసరమైన వివిధ యోగాసనాలని అధికారులు, విద్యార్థులచే యోగ మాస్టర్ లు ప్రాక్టీస్ చేపించారు. ఈ రన్ లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీఓ గోపిరామ్, వివిధ శాఖల కు చెందిన జిల్లా స్థాయి అధికారులు, యువత, క్రీడాకారులు, విద్యార్థులు, వాకర్స్ పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి

# జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయి పర్యటన







- వడ్ల కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి..
- రైతులకు అండగా ములుగు జిల్లా పోలీసులు
- వడ్ల రవాణా,తూకం అక్రమాలపై చర్యలు తీసుకుంటాం
- రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం..
- ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా జంగాలపల్లి వడ్ల కల్లాన్ని ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామ నాథ్ స్థానిక అధికారులైన ములుగు డిఎస్పీ రవీందర్, స్థానిక సీఐ ఎస్సైలతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..వడ్లను రైస్ మిల్లులకు తరలించేందుకు సరిపడా రవాణా సదుపాయాలు లేక ఆలస్యం జరుగుతోందని,దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎస్పీకి వివరించారు.అదేవిధంగా రైస్ మిల్లుల వద్ద కాంటా తూకంలో అధికంగా వడ్లు కట్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.రైతుల సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రైతులకు తెలిపారు,రైతుల సమస్యల పట్ల ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటూ రైతులకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు.అనంతరం అబ్బాపూర్‌లోని శ్రీమాతా ఆగ్రోటెక్ పారా బాయిల్డ్ రైస్ మిల్లును జిల్లా ఎస్పీ పరిశీలించారు.మిల్లులో వడ్ల నిల్వ,ప్రాసెసింగ్ విధానం, రోజుకు ఎంత మేర వడ్లు స్వీకరిస్తున్నారనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా కాంటా తూకం యంత్రాన్ని, వడ్ల నాణ్యత తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. రైతుల నుండి సాధ్యమైనంత ఎక్కువ వడ్లు పారదర్శకంగా కొనుగోలు చేయాలని,తూకం విషయంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా చూడాలని రైస్ మిల్ యాజమాన్యానికి ఎస్పీ ఆదేశించారు తూకంలో తేడాలు గమనిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోగల వడ్ల కల్లాలను స్థానిక పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ రోజువారి ఎగుమతిపై నివేదిక ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు.

# ఉత్సాహంగా 5కే మారథాన్ రన్

**జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్, కుడా చైర్మన్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 18, (ప్రజా జ్యోతి):** యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన 5కే మారథాన్ రన్ ఉత్సాహంగా సాగింది. యువజన, క్రీడల వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన ఈ మారథాన్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.హనుమకొండ జేఎన్ స్టేడియం నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన ఈ మారథాన్‌లో యువత, క్రీడాకారులు, విద్యార్థులు, వాకర్స్, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ నర్సింహరావు, డీవైఎస్‌వో ప్రశాంత్, డీపీఆర్‌వో అయూబ్ అలీతో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు అండగా.. సర్పంచ్ బొమ్మర నగేష్ అడుగులు..!

**- ఎండ ముదరక ముందే ఇంటికి వెళ్ళండి..కూలీలకు సర్పంచ్ హితవు**

**- ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలు జాగ్రత్తలు పాటించాలి**



**సంగెం, మే 18 (ప్రజాజ్యోతి) :** ధగధగలాడుతున్న ఎండల దృష్ట్యా ఉపాధి హామీ కూలీలు తమ ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని లోహిత గ్రామ సర్పంచ్ బొమ్మర నగేష్ సూచించారు. సోమవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఆయన, కూలీలందరికీ స్వయంగా మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.? ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మర నగేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోయిందని, కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఉదయం 6 గంటల నుంచే పనులు ప్రారంభించి,ఎండ ముదరక ముందే ఉదయం 10 గంటల కల్లా పనులు ముగించుకుని ఇళ్లకు చేరుకోవాలని అవగాహన కల్పించారు. పని ప్రదేశాల్లో నీడన విశ్రాంతి తీసుకోవాలని, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. కంద్రగడ్డలా మండుతున్న ఎండల్లో సర్పంచ్ స్వయంగా వచ్చి తమకు మజ్జిగ ప్యాకెట్లు అందించి,ధైర్యం చెప్పడం పట్ల ఉపాధి హామీ కూలీలు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, మేట్లు మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# పుష్కరాల ఏర్పాట్లు పరిశీలన

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 18 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద ఈ నెల 21 నుండి జూన్ 1 వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన ఘాట్‌ను పరిశీలించిన కలెక్టర్ భక్తుల సౌకర్యార్థం గోదావరి నదిలో క్వయర్ మ్యాట్ ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. భక్తులు సమాచారం తెలుసుకునేలా తగిన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం హెలిప్యాడ్‌ను పరిశీలించి, హెలిప్యాడ్ చుట్టూ బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం, నీరు చల్లడం, ప్రధాన ఘాట్ నుండి సరస్వతి ఘాట్ వరకు ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారిపై నిరంతరం నీటిని చల్లుతూ ఉండాలని ఆదేశించారు.గోదావరి నదిలో నీటి మట్టాన్ని పరిశీలించి, భద్రతా చర్యలల్లో భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రతి 50 మీటర్లకు బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, గజ ఈతగాళ్లను నియమించాలని సూచించారు.ఘాట్ మెట్లపై వేసిన అచ్చుల డిజైన్లకు రంగులు వేయాలని, సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేస్తున్న సదుపాయాలను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ లు హరికృష్ణ, రవీందర్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్, విద్యుత్తు, పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి



# సైకిల్ యాత్రకు సలాం .. సైకిల్ ఎక్కిన బీర్ల

### పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై వినూత్న నిరసన .. రైతులను ఇబ్బందులు పెట్టొద్దు అధికారులకు హెచ్చరిక

ఆలేరు మే 18 ప్రజా జ్యోతి: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనగా 27 కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేసి రైతులకు సేవ చేసినందుకు సంతోషంగా ఉందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ యార్డ్ తో పాటు కొలనుపాక గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసి ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలపై పెరుగుతున్న ఇంధ్ర భారం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తీసుకునేందుకు ఉదయం 6 గంటలకు యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాదాల నుండి కొలనుపాక సోమేశ్వర ఆలయం వరకు 27 కిలోమీటర్లు సైకిల్ యాత్ర నిర్వహించామన్నారు. ఆలేరు మార్కెట్ యార్డు సహా మొత్తం తొమ్మిది ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించామన్నారు. రైతులతో నేరుగా మాట్లాడి ధాన్యం కొనుగోలు పరిస్థితులు రవాణా సమస్యలు అమాలీల కొరత లారీల అందుబాటు వంటి అంశాలపై ఆరా తీశారు. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలింపులో జాప్యం ఉన్నట్లు గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెంటనే 9 కొనుగోలు కేంద్రాలకు లారీలు సమకూర్చి ధాన్యం రవాణా ప్రక్రియను వేగవంతం చేశారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలులో ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయన్నారు. పెరుగుతున్న ఇంధ్ర ధరల వల్ల రైతులు కార్మికులు మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీనికి నిరసనగా నెల రోజులపాటు ఆలేరు నియోజక వర్గ పర్యటనలో అధికార వాహనం ఎస్కార్టు వాహనాలను వినియోగించకుండా కేవలం ఎలక్ట్రా కు స్కూటీల ద్వారానే ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎజాస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు,మహిళా జిల్లా అధ్యక్షురాలు నీల పద్మ, మాజీ ఎంపీపీ అశోక్, మాజీ ఎంపీటీసీలు పిక్క శ్రీనివాస్, ఆరే ప్రశాంత్, నాయకులు నాగరాజు, సాగర్ రెడ్డి, వెంకటస్వామి, చాడ రాజు, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్, దూసరి మురళి, తదితరులు పాల్గొన్నారు






## తెలంగాణ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలి: దుగ్యాల రవీందర్ రావు

### ఉద్యమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తను గుర్తించాలని తుంగతుర్తి ఉద్యమకారుల విజ్ఞప్తి

తుంగతుర్తి, మే 18,(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులు పోరాటంలో గాయపడిన వారు జైలు జీవితం గడిపిన వారు మరియు క్షేత్రస్థాయి ఉద్యమకాలను గుర్తించి సమచిత గౌరవం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు దుగ్యాల రవీందర్ రావు అన్నారు.తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం పట్ల తుంగతుర్తి ప్రాంత ఉద్యమకారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారులు దుగ్యాల రవీందర్ రావు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... దశాబ్దాల పాటు సాగిన ఈ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాకాంక్షలను మరియు త్యాగాలను గుర్తించి అధికారిక గుర్తింపు ఇవ్వడం చాలా అవసరం అన్నారు. తెలంగాణ రాష్ట్రం రావడానికి అమరులైన ఉద్యమకారుల కుటుంబాలను, స్వచ్ఛందంగా సకలజనుల సమ్మెలో పాల్గొన్న సబండ వర్గాలు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు పాల్గొన్న ప్రతి వర్గాన్ని ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.అయితే చివరి విడతలో గుర్తించబడే ఉద్యమ కారులను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని కోరారు.



2001 నుంచి 2014 వరకు తెలంగాణ సాధన కోసం గ్రామాలు, పట్టణాల్లో పోరాటాలు నిర్వహించి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన అనేక మంది కార్యకర్తలు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యాలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రతి ఉద్యమకారుని గుర్తించి తగిన గౌరవం, సహాయం అందించాలని తెలంగాణ మలిదశ ఉద్యమ సహచరుల తరపున ప్రభుత్వాన్ని కోరారు.

## విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి

చింతలపాలెం, మే 18 (ప్రజా జ్యోతి) : విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కె. చంద్రశేఖర్, కె. సాయి క్రిష్ణ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం



ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కె. చంద్రశేఖర్, కె. సాయి క్రిష్ణ నేతృత్వంలో వానాకాలం సీజన్‌కు ముందు రైతులు విత్తన రకాల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రసాయన ఎరువులు, ముఖ్యంగా యూరియా మితిమీరిన వాడకం వల్ల నేల సారం తగ్గిపోతుందని, దాని ప్రభావంతో పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రసాయన పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన వరి వంగడాలు, సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి విధానాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి డి. సంధ్య, రైతులు మోర్తాల ముత్తారెడ్డి, యర్రబోలు శ్రీనివాస్ రెడ్డి, యర్రం లక్ష్మారెడ్డి, వెంకటప్పరెడ్డి పాల్గొని శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చించారు.

## ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

మోత్కూర్ , మే 18 (ప్రజా జ్యోతి) :
పెట్రోల్, డీజిల్, సిఎన్జి, వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని టౌన్ కాంగ్రెస్ నాయకుడు ,కౌన్సిలర్ కారుపోతుల వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూర్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధరలను నిరంతరం పెంచుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మరోసారి ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేసిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలను కేవలం పన్నులు చెల్లించే కీలు బొమ్మలు గా మాత్రమే చూస్తుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, సిఎన్జి, వాణిజ్య ఎల్పీజీ ధరల పెంపు వల్ల మధ్యతరగతి కుటుంబాలు, చిన్న వ్యాపారులు, హోటళ్లు, రవాణా కార్మికులు, రైతులు, దినసరి కూలీలు నష్ట పోతున్నారని తెలిపారు, రవాణా ఖర్చులు పెరగడం వల్ల ప్రతి నిత్యవసరల వస్తువులు ధర స్వయంచాలకంగా పెరిగి ద్రవ్యోల్బణం మరింత అధికమవుతుందన్నారు. ప్రజల ప్రయోజనాల కంటే ఆదాయం వసూళ్లు, ఎన్నికల రాజకీయాల పైనే బిజెపి ప్రభుత్వం దృష్టి పెట్టిందని విమర్శించారు. ఈ వైఫల్యానికి పెట్రోలియం మంత్రి వెంటనే బాధ్యత వహించి ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కారం చేయాలి : ఆర్డీఓ కృష్ణ రెడ్డి

భువనగిరి,మే 18 (ప్రజాజ్యోతి)
వివిధ,సమస్యల పై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీఓ కృష్ణ రెడ్డి అన్నారు. సోమవారం రోజు ఆర్డీఓ కార్యాల య ంలోని సమావేశ మందిరం లో,జరిగిన ప్రజావాణి కార్యక్రమంలోఆర్డీఓ,వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 17అర్జీలను,స్వీకరించారు.ఈ సందర్భంగా,వారు మాట్లాడుతూ ప్రజావాణిలో,వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఒకవేళ ఎవరైనా అలసత్వం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమం లో డి ఏ ఓ పి రాధ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సమగ్ర ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం

పాలకవీడు, మే 18(ప్రజా జ్యోతి ): పాలకవీడు మండలం గుడుగుండ్ల పాలెం గ్రామం లోసోమవారం రోజున సమగ్ర ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త డా. పి . అక్షిత్ సాయి రైతులకు భూసార పరీక్ష ప్రాముఖ్యతను, భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు చేసిన విజ్ఞప్తులలో ముఖ్యమైన రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం అవలంబించడం పైన రైతులకు వివరించారు. ముఖ్యంగా భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని తెలిపారు. రైతులు తమ భూముల ఉత్పాదకతను పెంచుకోవాలంటే మట్టి పరీక్ష ఆధారంగా ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సమగ్ర ఎరువుల వినియోగంలో భాగంగా పచ్చి రొట్ట ఎరువులు వాడకం వల్ల కలిగే లాభాలను వివరించారు. పచ్చి రొట్ట ఎరువుల వలన భూమి సారవంతం పెరగడం, నేల నిర్మాణం మెరుగుపడడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ సమతుల్య ఎరువుల వాడకం,



ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ. శ్రీకాంత్, గ్రామ రైతులు రాజీవ్, సురేందర్ రెడ్డి ఇతర రైతులు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## వృద్ధ దంపతులకు న్యాయం చేయాలని వేడుకోలు

మల్లేపల్లి, మే 18,(ప్రజాజ్యోతి): దేవరకొండ ప్రాంతానికి చెందిన గుంటూరు దక్షిణామూర్తి, కమలమ్మ వృద్ధ దంపతులు తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు. గత నాలుగు నుండి ఐదు సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఈ పరిస్థితిలో తమ పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు తమను మరింత మానసిక వేదనకు గురి చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తమ ఆస్తులను కొనుగోలు చేసినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, ఆస్తులన్నీ తనవేనంటూ కోర్టులో కేసులు వేసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. దీంతో తమ ఆస్తులను అమ్ముకునే అవకాశం కూడా లేకుండా పోయిందని వృద్ధ దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు.దాదాపు ఆరు సంవత్సరాలుగా పెద్ద కుమారుడు తమ ఆలనా పాలన పట్టించుకోకుండా దేవరకొండలో తన భార్య పిల్లలతో వేరుగా ఉంటున్నాడని తెలిపారు.అయితే చిన్న కుమారుడు గుంటూరు సత్యనారాయణ మాత్రమే గత ఆరు సంవత్సరాలుగా తమకు అండగా నిలిచి వైద్య ఖర్చులు, రోజువారీ అవసరాలు చూసుకుంటున్నాడని పేర్కొన్నారు.దక్షిణామూర్తి మాట్లాడుతూ, దాదాపు 15 సంవత్సరాల క్రితం విధులు నిర్వహిస్తున్న సమయంలో స్తంభంపై నుంచి జారి పడటంతో వెన్నెముకకు తీవ్ర గాయం అయిందని, అప్పటి నుంచి ఇంటికే పరిమితమయ్యానని చెప్పారు.ఆ సమయంలో తన ఉద్యోగం పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లుకు వచ్చేలా సహకరించానని, కానీ ఇప్పుడు అదే కుమారుడు తమను నిర్లక్ష్యం చేస్తున్నాడని వాపోయారు.ప్రస్తుతం తమ వైద్య చికిత్సల కోసం ప్రతి నెల రూ.50 వేల నుండి రూ.60 వేల వరకు ఖర్చవుతోందని, ఈ భారం చిన్న కుమారుడే భరిస్తున్నాడని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినా తమ బాధను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా అధికారులు స్పందించి, తమను చూసుకునే పిల్లలకే ఆస్తిపై హక్కులు ఉండేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వృద్ధ దంపతులు విజ్ఞప్తి చేశారు.



## ప్రజావాణిలో 51 అర్జీలు స్వీకరణ సత్వర పరిష్కారానికి కలెక్టర్ ఆదేశం

భువనగిరి మే18(ప్రజా జ్యోతి న్యూస్): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి 51 అర్జీలు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖకు 32, హౌసింగ్ శాఖకు 5, జిల్లా సంక్షేమ శాఖకు 3, మున్సిపాలిటీకి 2, సర్వే ల్యాండ్‌కు 2, గ్రామీణాభివృద్ధి శాఖకు 2, పంచాయతీ, ఎక్సైజ్, ఇరిగేషన్, చేనేత జౌళి, జిల్లా పరిషత్ శాఖలకు ఒక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు.
అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి ఉద్యోగుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రజావాణిలో వచ్చిన అర్జీలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జడ్పీ సీఈఓ శోభారాణితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కావాలి

### మంత్రి ఉత్తమ్ సహకారంతో ప్రగతి పనులు

హుజూర్ నగర్ మే 18 (ప్రజా జ్యోతి): అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగల వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం పట్టణంలో పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన దొంగరి వెంకటేశ్వర్లు ని మున్సిపల్ కౌన్సిలర్ కోలా ఉదయభానుఉపేందర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ప్రగతి పనులు పూర్తి చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో ఉత్తంకుమార్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి



పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు ఎక్కడ ఎన్నడూ లేనివిధంగా పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నా ఘనత మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కి దక్కిందన్నారు. సన్న బియ్యంతో పేదల కుటుంబాల్లో వెలుగులు నింపాయి అన్నారు.ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కె నాగేశ్వరావు, ధనుంజయ్, పోతుల జ్ఞానయ్య, పోటు ఉపేందర్, పాలడుగు రాజు, గొట్టముకుల రాములు, బండి భాస్కర్ గొర్రె వీరబాబు, తుమ్మ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## పర్యాటక వారోత్సవాలకు శ్రీకారం

### 99 రోజుల కార్యాచరణ పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి మే18(ప్రజా జ్యోతి న్యూస్): జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యాటక శాఖ చేపట్టనున్న 99 రోజుల కార్యచరణ ప్రణాళికకు సోమవారం శ్రీకారం చుట్టారు.కలెక్టరేట్ కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



అనురాగ్ జయంతి, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలిసి 99 రోజుల కార్యచరణ ప్రణాళికతో పాటు యువ టూరిజం క్లబ్స్ కార్యకలాపాలపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుంచి 23 వరకు జిల్లాలో పర్యాటక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధి, యువతలో పర్యాటక ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ధనంజనేయులు, డీపీఆర్ఓ అరుంధతి, హౌసింగ్ పీడీ అలివేలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మే 20న మెడికల్ షాపుల బంద్

కోదాడ టౌన్,మే 18 (ప్రజా జ్యోతి): ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆన్లైన్ ద్వారా వివిధ కంపెనీలు మందులను విక్రయించడం ద్వారా స్థానిక మెడికల్ షాపుల యజమానులు నష్టపోతున్నారంటూ ఆల్ ఇండియా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈనెల 20 బుధవారం మెడికల్ షాపుల బందును నిర్వహిస్తున్నట్లు కోదాడ కెమిస్ట్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కంపెనీలు ఆన్లైన్లో ప్రిస్క్రిప్షన్ తో సంబంధం లేకుండా వెరిఫై చేయకుండా మందులను విక్రయించడమే కాకుండా భారీ డిస్కౌంట్ లను అందిస్తుండడంతో స్థానిక దుకాణదారులు భారీగా నష్టపోతున్నామని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 12 లక్షల కు పైగా ఉన్న మెడికల్ షాపులు బందును పాటించనున్నట్లు ఆయన తెలిపారు. బిపి,షుగర్ లాంటి అత్యవసర మందులు అవసరమైన వారు ఒక రోజు ముందే తమకు కావలసిన మందులను కొనుగోలు చేసి పెట్టుకోవాల్సిందిగా ఆయన కోరారు.

### అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద

# అఖిలపక్షం, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా




**రుద్రూర్, మే 18 (ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండల కేంద్రంలోని అక్బర్ నగర్ వద్ద గల ప్రాంతీయ చెరుకు మరియు పరిశోధన స్థానం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వద్ద అఖిలపక్షం,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రుద్రూర్ మండల కేంద్రంలో అక్బర్ నగర్ లో గల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను జగిత్యాలలోని కళాశాలలో విలీనం చేయడానికి ప్రభుత్వం యూనివర్సిటీ అధికారులు నిర్ణయించారన్నారు. దానికి సంబంధించిన ప్రొసీడింగ్ ఆర్డర్స్ కూడా యూనివర్సిటీ అధికారులు సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం 2026-27 సంబంధించిన అడ్మిషన్లు ఇక అక్బర్ నగర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో జరగవని, జగిత్యాలలోని పోలాస కళాశాలలో విలీనం చేస్తున్నట్లు నిర్ణయించారు. దీనికి అఖిలపక్ష విద్యార్థి సంఘం నాయకులు పూర్తిగా వ్యతిరేకిస్తుంది. విద్యాభివృద్ధి చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నేడు ఉన్న కళాశాలలను మూసివేసి , విలీనం పేరుతో విద్యార్థులకు సాంకేతిక విద్య దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అక్బర్ నగర్ లోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కళాశాల నడపడానికి అన్ని సౌకర్యాలు ఉన్న ఇక్కడ విద్యార్థులు లేరనే నేపంతో కళాశాలను తరలించాలని చూస్తున్నారు. ఇక్కడ విద్యార్థులకు హాస్టల్ వసతి, సరిపడా తరగతి గదులు ప్రాక్టికల్ గా తెలుసుకోవడానికి వ్యవసాయ భూమి అన్ని రకాల శాస్త్రవేత్తలు అధ్యాపకులు అందుబాటులో ఉన్న కూడా ఇక్కడి నుంచి ఈ కళాశాల తలలించే క్రమంలో ఇదంతా జరుగుతున్నదని కొంత మంది అధికారులు కూడా దీనికి ప్రయత్నాలు చేస్తున్నారని మేము భావిస్తున్నాం. నిజామాబాద్ జిల్లా విద్యార్థులకు మోసం చేయడం అవుతుందని అన్నారు. ఇదే జరిగితే విద్యార్థులు అందరినీ ఏకం చేసి యూనివర్సిటీకి తాళం వేస్తాం అని హెచ్చరించారు. విద్యార్థుల అడ్మిషన్స్ ఏ విధంగా పెంచుకోవాలని చూడాలి తప్ప ఉన్న కళాశాల మూసివేయడం సరికాదని కళాశాలలో 20 మందికి విద్యార్థుల గాను 20 మంది విద్యార్థులు ఉన్నారు. ఎక్కడ కూడా విద్యార్థుల సంఖ్య తగ్గలేదు అయినా కూడా ఈ కళాశాలను తరలించే ప్రయత్నం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఒకటే ఉన్నది. దీని దృష్టిలో ఉంచుకొని కళాశాలను ఈ విద్యా సంవత్సరం ఇక్కడి నుంచే కొనసాగించాలని, ఇచ్చిన ప్రొసీడింగ్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఆర్. గౌతం కుమార్,అక్బర్ నగర్ గ్రామ సర్పంచ్ సీతారామరాజు, ఉప సర్పంచ్ హబీబ్ ఖాన్,జహీరాబాద్ దిశా కమిటీ సభ్యులు నడిపింటి నగేష్,పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్,మాజీ ఏఎంసీ చైర్మన్ బందెల సంజీవులు, మాజీ సర్పంచ్ రామ గౌడ్ అంబం గ్రామ సర్పంచ్ గంగాధర్,బీఎస్పీ మండల అధ్యక్షులు గౌతమ్ కామ్లే బిజెపి నాయకులు రాజు,చిన్న సాయిలు, బిఆర్ఎస్ నాయకులు ఎండి. మతిన్,మాజీ ఉప సర్పంచ్ నీరడి శంకర్,రజాక్,జాకీర్ , సురేష్,కృపారావు,అశోక్ గౌడ్, ఫిరోజ్ ఖాన్,లక్ష్మణ్,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటగిరి శ్రీచౌడేశ్వరి ఆలయంలో మూడు రోజుల ప్రత్యేక పూజలు



**కోటగిరి, మే 18, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలో శ్రీ చౌడేశ్వరి మాత ఆలయంలో జేష్ఠ అమావాస్య రోజు సందర్భంగా రాత్రిపూట అమ్మవారిని తీసుకొని ఊరు చివరన శ్రీ రామలింగాల వద్ద వెళ్లి అక్కడ శనివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం జరిపి రాత్రి 12 గంటలకు తిరిగి శ్రీ చాముండేశ్వరి ఆలయానికి వచ్చి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం శ్రీ రామలింగ చౌడేశ్వరి ఆలయంలో ఆదివారం రోజు న ఉదయం అమ్మవారి ఆలయంలో నూతన వస్త్రాలు ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించినారు దేవాంగ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది సోమవారం నాడు కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాంగ సంఘం అధ్యక్షులు కొండలవాడి విష్ణు, బ్రహ్మం, వారి ఆధ్వర్యంలో మూడు రోజుల అమ్మవారి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు చాముండేశ్వరి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ మంచి కలగాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్, గ్రామ పెద్దలు తేల రవికుమార్, మాజీ ఎంపీటీసీ గంగాధర్ దేశాయ్, దేవాంగ కుల సంఘ సభ్యులు ఆర్ అండ్ బి డి ఈ అదిలాబాద్ ప్రవీణ్ కుమార్, వడ్డే గంగారాం, వడ్డే దత్తు, వడ్డే నర్సింలు, దాబా శ్రీనివాస్, దాబా నాగభూషణం, దాబా రమేష్, కుల సంఘ సభ్యులు సంఘం అధ్యక్షులు కొండలవాడి విష్ణు, బ్రహ్మం, వడ్డ గణేష్, వడ్డే వినయ్, కుల సంఘ సభ్యులు అందరూ పిల్లలు సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు అనంతరం ముత్తైదులు ఆడపడుచులతో అమ్మవారికి గాజులతో అలంకరించి మూడు రోజుల అమ్మవారి పండగను ఘనంగా నిర్వహించారు.

### కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్

# పార్టీ అధ్యక్షుడిగా బోనగిరి భాస్కర్ నియామకం!




**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) మే - 18 :** కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఉప్లూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోనగిరి భాస్కర్ నియమితులయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు నాగేష్ రెడ్డిల సమన్వయంతో పార్టీ అధిష్టానం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ తో పాటు తాజా మాజీ అధ్యక్షుడు సుంకేట రవిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు సుంకేట రవి మాట్లాడుతూ, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా తనకు సహకరించి, పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ, పార్టీ ఎంతో నమ్మకంతో తనకు కల్పించిన ఈ అవకాశాన్ని, బాధ్యతను వమ్ము చేయకుండా క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠత కోసం కృషి చేస్తానని చెప్పారు. అధిష్టానం ఎలాంటి బాధ్యతలు అప్పజెప్పినా నాయకులను, కార్యకర్తలను అందరినీ కలుపుకుపోయి సమన్వయంతో ముందుకు సాగుతానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ గారికి, డీసీసీ అధ్యక్షుడు నాగేష్ రెడ్డి గారికి, మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఈరవత్రి అనిల్ గారికి, యూనియన్ కోఆపరేటివ్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి గారికి మరియు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ సునీల్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, ఉప్లూర్ గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, పడిగేలా ప్రవీణ్, ఉప సర్పంచ్ తక్కురి ముత్యం, బైండ్ల శ్రీనివాస్, కమ్మరి నరేష్, తక్కురి రాజశేఖర్, చౌట్‌పల్లి సర్పంచ్ అభ్యర్థి అల్లాకొండ రాజేష్, నాగుల ప్రదీప్, సుంకరి విజయ్ అడ్వకేట్, బోనగిరి లక్ష్మణ్, నిమ్మ రాజేంద్రప్రసాద్, శైలేందర్, కుంట ఆనంద్, జగదీష్, శేఖర్, నరేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి

# అరవింద్‌ను కలిసిన బ్యాంకు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు






**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 18** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ను బ్యాంకు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సోమవారం కలిశారు. జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలోగల ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి, తమ సమస్యలు, డిమాండ్లపై మెమోరాండం అందజేశారు. కేంద్ర ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ ఫోరమ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసనల్లో భాగంగా ఎంపికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం సమావేశంలో ఉద్యోగ భద్రత, పెన్షన్ హక్కులు, బ్యాంకుల ప్రైవేటీకరణ, సిబ్బంది కొరత, పెరుగుతున్న పనిభారం వంటి అంశాలపై ఎంపీతో సుదీర్ఘంగా చర్చించారు. నూతన పెన్షన్ విధానం (ఎన్‌పీఎస్) ఉద్యోగుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెడుతోందని పేర్కొంటూ పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కోరారు. అలాగే ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాలను ఉపసంహరించుకుని ప్రజా రంగ బ్యాంకులను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు, ఆరోగ్య భద్రతా పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నిజామాబాద్ నగరంలోని ప్రగతి భవన్ ఎస్‌బీఐ బ్రాంచ్ ఎదుట నిరసన చేపట్టి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, గురునాథ్, శ్రీనివాస్, సునంద, ప్రమోద్, సుధాకర్, సుప్రీం, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### కోటగిరి గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి పదవ తరగతిలో మండల టాపర్ విద్యార్థినికి సన్మానం



**కోటగిరి, మే 18, ప్రజా జ్యోతి .** కోటగిరి మండల కేంద్రానికి చెందిన శ్రీ ప్రియ తండ్రి శివ కుమార్ ఎంబిబిఎస్ కోర్సులో టాపర్ గా రావడంతో ఆమెను పదవ తరగతి పరీక్ష లో కోటగిరి మండల టాపర్ గా యశశ్రీ హై స్కూల్ కు చెందిన హంతుల్లా హతిక్యు జబ్బర్ సింగ్ కోటగిరి గ్రామ సర్పంచ్ గారు, ఉప సర్పంచ్ బర్ల మధుకర్ , కార్యదర్శి మరియు వార్డ్ సభ్యులు గ్రామ పంచాయతీ లో వారికి శాలువాలు పూల మాలలు వేసి ఘనంగా సన్మానించి స్వీట్లు పంచిపెట్టారు. కోటగిరి మంచి పేరు ప్రతిష్ఠలు తేవాలని సర్పంచ్ వారికి తెలియ జేశారు.

### తండ్రి జ్ఞాపకాన్ని సేవలో నిలిపిన తనయుడు

సుల్తాన్‌పేట్‌కు స్టీల్ పాడె వితరణ సంతోష్ పటేల్



**బిచ్కుంద (ప్రజాజ్యోతి ) 18 మే** మద్నూర్ మండలం సుల్తాన్‌పేట్ గ్రామానికి చెందిన సంతోష్ పటేల్ సోమవారం తన తండ్రి కీర్తిశేషులు దేవీదాస్ పటేల్ జ్ఞాపకార్థం గ్రామానికి స్టీల్ పాడెను వితరణగా అందజేశారు. సంతోష్ పటేల్ గతంలో సుల్తాన్‌పేట్ గ్రామ పంచాయతీకి సిమెంటు కుర్చీలు, పాఠశాలకు సీసీ కెమెరాలు, విద్యార్థులకు ప్లేట్లు, బెంచీలు పంపిణీ చేయడంతో పాటు ఇటీవల కుమారుడి పుట్టినరోజు సందర్భంగా మద్నూర్ గోశాలకు రూ.11 వేల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్ బాలరాజ్, బస్వంత్ రావ్ పటేల్, మధుకర్ పటేల్, సంజు మహారాజ్, బాలాజీ పటేల్, మారుతి, భీమ్ పటేల్, బాబు పటేల్, బాలు, అంజయ్య, సెక్రటరీ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 7 ఏళ్లల్లో ఎంపీగా జిల్లాకు నువ్వు తెచ్చిందేమి లేదు గాడిద గుడ్డు



- ఎమ్మెల్యే భూపతి రెడ్డి - జిల్లా కోసం కేంద్రం చేసిందేంటో చెప్పు
- అష్టకష్టాలు పడ్డ బీజేపీ అధికారంలోకి రాదు
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఒక కలే
- కరీంనగర్ స్మార్ట్ సిటీ చేస్తే.. నిజామాబాద్ సంగతేంటి
- రాష్ట్రంలో బీజేపీ కి ఆదరణ లేదు - ఎంపీ అరవింద్ చిల్లర మాటలు మానుకో
- బండి సంజయ్ పదవి ఊడితే దాన్ని పొందటానికే ఎంపీ అరవింద్ పాకులాట
- నామమాత్రంగా పసుపు బోర్డు తెచ్చి..చేసిందేమీ లేదు
- పసుపు బోర్డు చెక్క బోర్డుకే పరిమితమైంది
- ఒక బీసీ బిడ్డకు పార్టీ అధ్యక్ష పదవిస్తే బీజేపీ ఓర్వలేకపోతుంది
- బీజేపీ చరిత్రలో ఎప్పుడైనా నిజామాబాద్ కు అధ్యక్ష పదవులిచ్చారా..?
- ఎంపీ వ్యాఖ్యల్లో పసలేదు
- మున్సిపాలిటీ, సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ కి తగిన బుద్ధి చెప్పారు..
- ఎంపీ అరవింద్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**నిజామాబాద్ రూరల్ ప్రజాజ్యోతి మే 18** 7 ఏళ్ళ నిజామాబాద్ ఎంపీ గా, 12 ఏళ్ళ కేంద్ర బీజేపీ పాలనలో నిజామాబాద్ జిల్లాకు గాడిద గుడ్డు కూడా ఇవ్వలేదని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎంపీ అరవింద్ చిల్లర రాజకీయాలకు తెరలేపుతూ.. సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం మీడియాకు ఓ వీడియో సందేశం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ..నిజామాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దడానికి సీఎం సహా ఇక్కడి పార్టీ నాయకులంతా అహర్నిశలు శ్రమిస్తున్నారని.. అది పట్టనట్లు ఎంపీ అరవింద్ చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. జిల్లాకు రింగ్ రోడ్ అనేది ఎన్నికల హామీ కాదని .. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చిన సందర్భంలో ఇక్కడి పార్టీ నాయకులు విన్నవిస్తే.. తప్పకుండా రింగ్ రోడ్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఏది ఏమైనా త్వరలోనే జిల్లాకు రింగ్ రోడ్ రావడం ఖాయమన్నారు. కానీ దానిని వక్రీకరించి బీజేపీ దుష్ప్రచారం చేసే ప్రయత్నం చేస్తోందని... కానీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తప్పకుండా తిప్పికొడతారన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడి వ్యవహారంలో ఎక్కడ ఆయన పదవి ఊడితే దానిని పొందే కుట్రలో భాగంగానే.. ఈరోజు ఎంపీ అరవింద్ ప్రధాని మోడీని ఇంప్రెస్ చేయడానికి.. సీఎం రేవంత్ రెడ్డి పై మాట్లాడుతున్నారని విమర్శించారు. కరీంనగర్ విస్తీర్ణంలో నిజామాబాద్ కంటే చిన్నదైనప్పటికీ స్మార్ట్ సిటీగా అయిందని మరి నిజామాబాద్ ఎందుకు కాలేదో ఎంపీ చెప్పాలని ప్రశ్నించారు. లక్కంపల్లి లో సెజ్ (ప్రత్యేక ఆర్థిక మండలి) అంశంపై సమాధానం చెప్పాలన్నారు. 12 ఏళ్ళలో కేంద్రంలోని బిజెపి తెలంగాణ రాష్ట్రానికి అదేవిధంగా 7 ఏళ్లు ఎంపీ గా నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి నువ్వు చేసిందేమిటో చెప్పాలన్నారు. జిల్లాకు తెచ్చిన పసుపు బోర్డు ఇప్పటికీ సొంత భవనం నోచుకోలేదన్నారు. కనీసం పూర్తిస్థాయిలో కార్యవర్గం లేకుండా కేవలం పసుపు బోర్డు చెక్క బోర్డుకు మాత్రమే పరిమితమైందన్నారు. దీన్ని వల్ల రైతులకు పెద్దగా ప్రయోజనం ఏమీ లేదన్నారు. ఇవ్వాళ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఓ వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధిని కాంక్షించి పరిపాలన సాగిస్తుంటే బీజేపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ చరిత్రలో ఇప్పటి వరకు నిజామాబాద్ జిల్లాకు రెండు సార్లు (రెండు పర్యాయాలు డి శ్రీనివాస్) రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చిందని తెలిపిన ఎమ్మెల్యే.. మరి బీజేపీ చరిత్రలో ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. ఒక బీసీ బిడ్డకు అధ్యక్ష పదవి ఇస్తే బీజేపీ ఓర్వలేకే అనుచిత వ్యాఖ్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

**బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావడం కలనే..!**

ఇక బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావడం అది కలగానే మిగిలిపోతుందని .. బీజేపీకి రాష్ట్రంలో ఆదరణ లేదన్నారు. దానికి నిదర్శనమే ఇటీవల రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో జరిగిన మున్సిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్ తో పాటు సర్పంచ్ ఎన్నికల్లో ఫలితాలు అన్నారు. సొంత పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా మునిసిపల్ కార్పొరేషన్ పొందకుండా ఈరోజు ఫెయిలూర్ ఎంపీగా అరవింద్ నిలిచారన్నారు. అయినా సిగ్గులేకుండా 15 రోజులకోసారి ప్రెస్ మీట్ లు పెడుతూ.. ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇక దేశంలో బీజేపీ అసమర్థ పాలన సాగిస్తుందని విమర్శించారు. దేశంలో ఓ వైపు ధరలు పెరిగిపోతూ.. సామాన్యులు ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు పేదరికం నిరుద్యోగం పేట్రేగిపోతుందని చెప్పారు. పాలన గాడితప్పుతూ.. ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు. నీట్ పేపర్ లీకులు ఇతరత్రా సంఘటనలే ఇందుకు నిదర్శనమన్నారు. బీజేపీ వైఫల్యాలను కప్పిపుచ్చడానికి కాంగ్రెస్ పై అనవసరపు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాబోవు రోజుల్లో దేశంలో బీజేపీ పోయి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వాన్ని ప్రశ్నించే స్థాయి ఎంపీ అరవింద్ కు లేదన్నారు. ఇప్పటికైనా అనవసరపు చిల్లర మాటలు మానుకొని జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు తెచ్చి అంశంపై దృష్టి సారించాలని హితవు పలికారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాకు తెచ్చింది ఇవే ..!**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిజామాబాద్ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల మంజూరు తో పాటు రూ. 600 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ (బోధన్,ఆర్మూరు, నిజామాబాద్) మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో దాదాపు రూ.100 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. జిల్లాను వ్యవసాయరంగంలో అభివృద్ధి చేస్తూ.. ఈ యేడు యాసంగి సీజన్ ధాన్యం సేకరణలో రాష్ట్రంలోనే నిజామాబాద్ జిల్లా అగ్రగామిగా నిలిచిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 5.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా అందుకు సంబంధించిన రూ. 1358 కోట్లు 61,442 మంది రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రజలు చాలా తెలివైన వారని ప్రతిదీ గమనిస్తూ ఉంటారని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో బీజేపీ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.

### పంచాయితీ రాజ్ ట్రిబ్యునల్ మెంబెర్ బాస


# వేణుగోపాల్ యాదవ్‌కు ఉప్లూర్ గ్రామంలో ఘన స్వాగతం



**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) మే - 18 :** టీపీసీసీ అధికార ప్రతినిధి, కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన బాస వేణుగోపాల్ యాదవ్ గారు ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ సభ్యునిగా నియమితులయ్యారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మొదటిసారి తన స్వగ్రామానికి చేరుకోవడంతో, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలోని బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబెడ్కర్ గారి విగ్రహం వద్ద నుండి ఈ భారీ స్వాగత ర్యాలీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా వేణుగోపాల్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అక్కడి నుంచి గ్రామ ప్రజలతో కలిసి బాల రాజేశ్వర స్వామి దేవాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ మాట్లాడుతూ, మన ఉప్లూర్ గ్రామ ముద్దుబిడ్డ ఒక పేద కుటుంబంలో జన్మించి, రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ పట్టుదలతో ముందుకు సాగారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సన్నిహితుడిగా మంచి పేరు తెచ్చుకుని, ఈరోజు ప్రభుత్వ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబెర్‌గా నియమితుడవడం మన గ్రామానికి ఎంతో గర్వకారణమని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన రాజకీయంగా ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని, గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబెర్ బాస వేణుగోపాల్ యాదవ్ గారు మాట్లాడుతూ, తనకు ఇంత పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు, మహిళా సోదరీమణులకు, యువతకు, పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు అప్పగించిన పదవీ బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వహించి, రాష్ట్ర పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్ఠతకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే తన సొంత గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యమై, గ్రామానికి కావలసిన ప్రత్యేక నిధులను మంజూరు చేయిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, మండల ఉపాధ్యక్షుడు వన్నెల రాజేశ్వర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేందర్, పార్టీ నాయకులు గంగరెడ్డి, తిరుపతి రెడ్డి, అడ్వకేట్ సుంకరి విజయ్, సాధుల్లా, రాకేష్, అనిల్, డాక్టర్ నరేష్, శ్రీనివాస్, సాధిక్, ఆంజనేయులు, సల్మాన్, క్రాంతి రెడ్డి, సాగర్, రమేష్, ఉబెద్,, సాగర్, అలాగే గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో చేనేత సహకార సంఘాల తుది ఓటర్ల జాబితా విడుదల

**కామారెడ్డి ప్రతినిధి మే 18. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలోని ప్రాథమిక చేనేత సహకార సంఘాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా అర్హులైన సభ్యులతో కూడిన తుది ఓటర్ల జాబితా సిద్ధం చేసినట్లు జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం.సాగర్ తెలిపారు. సంబంధిత సహకార సంఘాలకు చెందిన సభ్యుల వివరాలు, అర్హత ప్రమాణాలను సహాయ సంచాలకుల స్థాయిలో పరిశీలించి తుది సభ్యత్వ జాబితాను అధికారికంగా ఆమోదించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే విడుదల చేసిన ప్రాథమిక ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, పేర్ల సవరణలు, చేర్పులను నిబంధనల ప్రకారం పరిష్కరించి తుది ఓటర్ల జాబితాను రూపొందించినట్లు తెలిపారు. ఈ తుది జాబితాను సభ్యుల సమాచారం కోసం కామారెడ్డిలోని జిల్లా చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయ నోటీసు బోర్డుపై, అలాగే సంబంధిత ప్రాథమిక చేనేత సహకార సంఘాల కార్యాలయాల్లో ప్రదర్శనకు ఉంచినట్లు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన తుది ప్రతిపాదనలను రాష్ట్ర సహకార ఎన్నికల అధికారులకు త్వరలో పంపనున్నట్లు తెలిపారు. తదుపరి ఎన్నికల ప్రక్రియ మొత్తం ఈ తుది ఓటర్ల జాబితా ఆధారంగానే కొనసాగుతుందని పేర్కొన్నారు. అర్హులైన సభ్యులందరూ ఈ విషయాన్ని గమనించి తమ వివరాలను సంబంధిత కార్యాలయాల్లో పరిశీలించుకోవాలని సూచించారు.



## వ్యాయామంతో ఆరోగ్యం

**– 2కె రన్‌తో యువతకు స్ఫూర్తి**

**– జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సత్తార్**



**వికారాబాద్, మే 18 (ప్రజాజ్యోతి):** వ్యాయామం చేయడం ద్వారా శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక దృఢత్వం కూడా పెరుగుతుందని యువజన క్రీడా అధికారి మహమ్మద్ సత్తార్ తెలిపారు. సోమవారం 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన యువజన, క్రీడల వారోత్సవాల సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. వికారాబాద్ జిల్లా బ్లాక్ గ్రౌండ్ నుండి ఎన్నెపల్లి చౌరస్తా వరకు జరిగిన ఈ రన్‌ను మహమ్మద్ సత్తార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ వాకింగ్, రన్నింగ్ వంటి వ్యాయామాలు చేయడం వల్ల శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. రన్నింగ్ అనేది స్ట్రాటజీ, వేగం, శక్తిని సమతుల్యం చేసుకోవడం నేర్పే గొప్ప క్రీడ అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు క్రమశిక్షణ, ఓర్పును పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించి, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచి, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుందని చెప్పారు. మానసిక ఒత్తిడిని తగ్గించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో కూడా వ్యాయామం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, యువత, క్రీడాకారులు, విద్యార్థులు, వాకర్స్, పి.ఇ.టి లు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వికారాబాద్ బస్ స్టేషన్‌లో సత్యసాయి సేవాసమితి చలివేంద్రం ప్రారంభం





**వికారాబాద్ ప్రతినిధి మే18(ప్రజాజ్యోతి):** భగవాన్ సత్యసాయి బాబా వారి అనుగ్రహంతో సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం (18–05–2026) ఉదయం వికారాబాద్ బస్ స్టేషన్‌లో ప్రయాణికుల కోసం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బస్ డిపో మేనేజర్ నమ్రత ప్రారంభించారు. ఈ సందర్భంగా నమ్రత మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సత్యసాయి సేవాసంస్థల గొప్ప లక్షణమని అభినందించారు. సమితి కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, వేసవి కాలం ముగిసే వరకు ప్రతిరోజూ ప్రయాణికులకు చల్లని మినరల్ వాటర్ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది స్టేషన్ కంట్రోలర్ అజీజ్ మియా, గోపాల్, కార్గో ఏజెంట్ సంగమేశ్వర్‌తో పాటు సత్యసాయి సేవాసంస్థల జిల్లా డివైసి బసవేశ్వర్, వేణుగోపాల్, రాజశేఖర్, వసంత్, చంద్రారెడ్డి, మల్లేశం, కుమార్ సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**చేవెళ్ల మే 18(ప్రజా జ్యోతి) :** బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. మంత్రి పదవిలో కొనసాగితే కేసు విచారణను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని ఆయన ఆరోపించారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో సిపిఐ చేవెళ్ల మండల కౌన్సిల్ సమావేశాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి కె.రామస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాలమాకుల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ.. బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. 'బేటీ పడావో––బేటీ బచావో' నినాదానికి బండి సంజయ్‌కు అర్థం తెలుసా అని ప్రశ్నించిన ఆయన, బాధితురాలిపై చేసిన వ్యాఖ్యలు అనుచితమని విమర్శించారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి. మక్బూల్, ఎన్ఎఫ్ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణగౌడ్, కౌన్సిల్ సభ్యులు పాపయ్య, పెంటయ్య, బండ ఎలీషా, సాయిలు, పోచయ్య, మల్లేష్, వినోద్, లలిత, మీనాక్షి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ సర్కిల్ నూతన డీసీ తిరుపతికి ఘన స్వాగతం

**– శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కర్క నాగరాజు**



**బాలానగర్, మే 18 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తిరుపతి ని కూకట్‌పల్లి నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కర్క నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కర్క నాగరాజు తిరుపతిని శాలువాతో సత్కరించి, పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కర్క నాగరాజు మాట్లాడుతూ మూసాపేట్ సర్కిల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను డీసీ తిరుపతి పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరిస్తారని పూర్తి నమ్మకం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చురుకుగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్కిల్ అభివృద్ధి, కార్మికుల సమస్యలు, స్థానిక ప్రజల అవసరాల పై కూడా చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీ కంటైనర్స్ యూనియన్ నాయకులు జగన్, పాషా, లోహిత్ రాజ్ తదితరులు పాల్గొని నూతన డీసీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కొత్త డీసీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్ష స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజావాణికి జిల్లా అధికారుల హాజరు తప్పనిసరి

**కలెక్టర్ దీపక్ తివారి ఆదేశం**





**వికారాబాద్ ప్రతినిధి, మే 18 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినిపిస్తూ దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. ఆర్‌డీవో, తహసీల్దార్ పరిధిలో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులు, గృహనిర్మాణం, వ్యవసాయం, ఉపాధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 151 దరఖాస్తులు స్వీకరించగా, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటాచారి, ఉమాశంకర్ ప్రసాద్, జడ్పీ సీఈఓ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల కోసం రైతు మహా ధర్నా







**– రైతులకు సరిపడ్డ గని బ్యాగులు ప్రభుత్వం అందించాలి**

**– వడ్లు కొనుగోలు చేసిన రెండు రోజులలో డబ్బులు ఖాతాలో జమ చేయాలి**

**దౌల్తాబాద్, మే,(ప్రజాజ్యోతి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో రైతులకు కనీసం గన్నీ బ్యాగులు కూడా పంపిణీ చేయలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వనికి వ్యతిరేకంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో రైతు మహాధర్నా కార్యక్రమం నిర్వహించి నిరసన వ్యక్తం చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సరైన సమయంలో వడ్లు కొనుగోలు చేయక సరిపడ గన్ని బ్యాగుల సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్ర నిర్వాహకులు వద్దలో తాలు ఉంది అని చెప్పి ఒక క్వింటాలకు 10 కిలోల చొప్పున షూట్ తియ్యడం సరికాదన్నారు. ఒక క్వింటాలుకు 10 కిలోల చొప్పున తిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే అమలి చార్జీలు అని ఒక సంచికి 30/– రూపాయలు వసూలు చేస్తున్నారు అని హెచ్చరించారు. అందువలన వెంటనే రైతులకు సరిపడ గన్ని బ్యాగులు అందించి వడ్లు కొనుకోలు చేసి రెండు రోజుల్లో డబ్బులు అకౌంట్లో జమ చేయాలని కాంగ్రెస్ సర్కార్ ను డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కనీసం ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ రైతులకు గన్నీ బ్యాగులు కూడా పంపిణీ చేయలేకపోతున్నవంటే రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఏవిధంగా ఉందో ప్రజలు గ్రహించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ







**– పరిశీలించిన తహశీల్దార్ సాహిదా బేగం**

**బషీరాబాద్ మే 18 ప్రజాజ్యోతి :** మండల పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పారదర్శకంగా నిర్వహించాలని బషీరాబాద్ తాశీల్దార్ సాహిదా బేగం పేర్కొన్నారు. సోమవారం కాశీంపూర్, దామర్ చెడ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ సాహిదా బేగం సందర్శించి తనిఖీలు చేపట్టారు.

ధాన్యాన్ని పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా, వారికి కావలసిన గోనేసంచులు, తూకాలలో మోసం జరగకుండా చూడాలని సూచించారు. కాశీంపూర్ సెంటర్లో ఇంతవరకు ఎన్ని వడ్ల బ్యాగుల సంచులు మిల్లులకు పంపించారని అడిగారు. అక్కడున్న ఐకెపి వారిని అడుగగా సుమారు 3039 బ్యాగులు పంపించమని తెలిపారు. వడ్లు తడవకుండా రైతులకు తాడిపత్రి లు ఏర్పాటు చేయాలని సూచించారు. దళారులను నమ్మొద్దని రైతులకు తెలియజేయడం జరిగింది.

వచ్చిన వరి ధాన్యాన్ని నిల్వ ఉంచకుండా వెంటవెంటనే మిల్లులకు పంపియాలని అక్కడున్న అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సీసీ కృష్ణ, అంపయ్య, కాశీపూర్ క్లస్టర్ వ్యవసాయ అధికారి సౌమ్య, ఐకెపి గ్రామ సంఘం అధ్యక్షురాలు సిబ్బంది, మంగమ్మ, కార్యదర్శి అరుణమ్మ, పద్మ, సునీతమ్మ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గోమాతను పూజించడం మన సంప్రదాయం







- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
- **ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి ఆధ్వర్యంలో గోశాల ప్రారంభోత్సవం**
- **హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ఎంఎస్ఎన్ అధినేత జీవన్ రెడ్డి**

**కొత్తూర్ మే 18 (ప్రజాజ్యోతి) :** గోమాతను పూజించడం మన సంప్రదాయం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,ఎంఎస్ఎన్ అధినేత జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వయంబుగా వెలిసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో గోశాల ఏర్పాటు చేయడం ఎంతో ఆనందకర విషయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ,సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమార స్వామి గౌడ్,సర్పంచులు దయానంద్ గుప్తా, గబ్రు చౌహన్,బోకుల శ్రీరాములు, పిఎసిఎస్ చైర్మన్ పద్మారావు,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి,కృష్ణ,మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్,దేశాల రమేష్, శంకర్, పద్మ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో క్రెడిట్ చోరీ కొరకే బిఆర్ఎస్ నాయకుల ఆరాటం

**– ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతోనే రోడ్డు విస్తరణ పనులు మంజూరు**

**– వివిధ శాఖల అనుమతుల ఆలస్యం వల్లే, రోడ్డు పనులు ఆలస్యం**

**– రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి, త్వరలోనే బీటీ రోడ్డు నిర్మాణం**

**– శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్**





**రాజేంద్రనగర్, మే 18 (ప్రజాజ్యోతి) :** రోడ్డు నిర్మాణంలో క్రెడిట్ చోరీ కొరకే బిఆర్ఎస్ నాయకులు ఆరాటపడుతున్నారని శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ అన్నారు. ఇటీవల బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై ఆందోళన చేసి ఇప్పుడు మా వల్లే రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని చెప్పడాన్ని శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్– రాల్లగూడ రోడ్డు విస్తరంపరులను శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనులు అంటే ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతే రోడ్డు వేయాల్సి ఉంటుందన్న విషయం మీకు తెలియంది కాదన్నారు. గత నెలలో జిహెచ్ఎంసి అధికారులు డ్రైనేజీలకు సంబంధించిన పనులను హెచ్ఆర్డిఎస్ఎల్ కాంట్రాక్టర్లకు ముట్ట చెప్పడం జరిగిందన్నారు. గత శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు రోడ్డు విశ్వంలో అడ్డంగా ఉన్న స్తంభాలను తీయడానికి కాంట్రాక్టర్లకు అనుమతులు ఇచ్చారన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించి చేస్తున్నారన్నారు. వచ్చే 26వ తేదీన ఎవరు ధర్నాలు చేసినా చేయకపోయినా బీటీ రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. రాల్లగూడ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమైనప్పటి నుండి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో సహా స్థానిక నాయకుల మందరము రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని సంకల్పంతో పనిచేయడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు పూర్తిగా సమాచారం తీసుకుని మాట్లాడితే బాగుంటుంది అన్నారు. మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,ప్రభుత్వంపై బురదజల్లే విధంగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న రోజుల్లో కనీసం ఈ రోడ్డును పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కేవలం ఇప్పుడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతుంటే బిఆర్ఎస్ నాయకులు కేవలం క్రెడిట్ చోరీ కొరకే వారు కుటీల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని కల్లిబల్లి మాటలు చెప్పిన ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల ప్రసాద్, నాగేష్ యాదవ్, శ్రీనివాస్, మహారాజ్, సుభాష్, శ్రీశైలం, ప్రభాకర్, విజయ్ కుమార్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో టూరిజం, యువజన క్రీడా వారోత్సవాలకు శ్రీకారం

**బ్రోచర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి, మే 18(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లాలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18 నుండి 23 వరకు టూరిజం వీక్ పాటు యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టూరిజం వీక్, యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్ పోస్టర్లు, బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా "యువ టూరిజం క్లబ్" పోస్టర్‌ను విడుదల చేశారు. యువతలో పర్యాటకంపై అవగాహన పెంపొందించి, స్థానిక పర్యాటక ప్రదేశాల అభివృద్ధి, పరిరక్షణలో భాగస్వామ్యం కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఉమాశంకర్, వెంకటాచారి, జడ్పీ సీఈఓ సుదీర్, రేంజ్ అధికారి శ్యామ్ పాల్గొన్నారు.

## మా గ్రామానికి గ్యాస్ సరఫరా కొనసాగించాలి

**ప్రజావాణిలో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన కరణ్ కోట్ సర్పంచ్**



**తాండూరు మే 18 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామానికి వంట గ్యాస్ సిలిండర్లు సరఫరాను కొనసాగించాలని కరణ్ కోట్ గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, పలువురు యువకులతో కలిసి ప్రజా వాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సోమవారం రోజు మండల కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో తాండూరు తహసీల్దార్ తార సింగ్ ను కలిసి గ్రామానికి గ్యాస్ సిలిండర్ల సరఫరాను మాధురి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పూర్తిగా నిలిపి వేశారని వినతి పత్రం సమర్పించినట్లు చెప్పారు. గత కొంతకాలంగా కరణ్ కోట్ గ్రామానికి కావాల్సిన గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేయడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. దీంతో స్పందించిన తహసిల్దార్ తార సింగ్ గ్యాస్ సిలిండర్ ఏజెన్సీకి మాట్లాడి గ్రామానికి గ్యాస్ సిలిండర్ల సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు యువ నాయకుడు భరత్ కిషోర్, స్థానిక గ్రామ పెద్దలు కులకర్ణి అనంత్ రావ్, జగ్గయ్య,రవి,వెంకటేష్,బాలు తదితరులు ఉన్నారు.

## పానీ హో తో క్లియర్' ప్రచారం ప్రారంభించిన క్లియర్ ప్రీమియం వాటర్




**హైదరాబాద్, మే 18 (ప్రజా జ్యోతి) :** క్లియర్ ప్రీమియం వాటర్ తన ప్రతిష్టాత్మక 'పానీ హో తో క్లియర్' ప్రచారాన్ని ప్రారంభించినట్లు క్లియర్ ప్రీమియం వాటర్ వ్యవస్థాపకుడు, సీఈఓ నయన్ షా సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతీయ వినియోగదారులను అసలైన దానిని ఎంచుకునేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ప్రచారంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. బ్రాండ్ అంబాసిడర్ హృతిక్ రోషన్ నటించిన ఈ కొత్త టీవీసీ హాస్యం, సాంస్కృతిక జ్ఞాపకాలు, స్పష్టమైన సందేశంతో భారత దేశంలోని నకిలీ నీటి మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుందని తెలిపారు. క్లియర్ వాటర్ గత మూడేళ్లుగా మార్కెట్ లో నాణ్యతతో కూడిన నిబద్ధతను ప్రదర్శిస్తుందని తెలిపారు. వినియోగదారులకు సురక్షితమైన తాగునీటిని అందిస్తూ, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

## చేవెళ్లలో ఐకెపి వివోఏల సమ్మె..!

**– సమస్యలు పరిష్కరించాలి**

**– కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్**

**– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



**చేవెళ్ల, మే 18(ప్రజా జ్యోతి) :** వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐకెపి వివోఏలు సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో సమ్మె చేపట్టారు. వివోఏల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ ఆందోళనలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, ఐకెపి వివోఏ మండల సలహాదారు చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. వివోఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లినా పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వివోఏలకు అనేక హామీలు ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి 28 నెలలు గడిచినా ఒక్క హామీ కూడా అమలు కాలేదన్నారు. ప్రభుత్వం వెంటనే వివోఏలకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏల సంఘం చేవెళ్ల మండల అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి ఆలూరు ప్రమీల, కోశాధికారి జ్యోతి, శంకర్, సుజాత, ప్రేమలత, అమృత, నిర్మల, సల్మా, అస్రా బేగం, లలిత, స్వప్న, హేమలత, సుశీల పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్షణకు హెల్త్ ఇన్సూరెన్సే అండ...

కరీంనగర్ టౌన్, మే 18 (ప్రజాజ్యోతి )
మనిషి ఒక్కసారి తీవ్ర అనారోగ్యం పాలైతే అప్పటి వరకు దాచుకున్న డబ్బంతా వైద్యానికే ఖర్చవుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో మన సేవింగ్స్‌లో కొంత ఖర్చుపెట్టి హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటే మానసిక ప్రశాంతతతో జీవించవచ్చని కరీంనగర్ మెడికవర్ వైద్యులు తెలిపారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నగరంలోని వీ–పార్క్ హోటల్‌లో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో హెల్త్‌టాక్, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... ఇన్సూరెన్స్ ఉన్న పేషెంట్లకు రోగి ఆర్థిక పరిస్థితిని కాకుండా, అతనికి అవసరమైన వైద్యాన్ని సమయానికి అందించేందుకు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఆరోగ్య సమస్య వచ్చిన తర్వాత ఆందోళన చెందడం కంటే ముందుగానే




ఆరోగ్యంపై దృష్టి పెట్టడం ఉత్తమమని సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సుమారు 150 మందికి నిపుణులైన వైద్యులు సేవలందించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించి తక్షణ రోగ నిర్ధారణ చేశారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆద్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరం, హెల్త్‌టాక్ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ లోకేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ తాహా, స్టార్ హెల్త్ జోనల్ మేనేజర్ కుమార్ గోపు, డివిజనల్ మేనేజర్ కదార్ల శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ మాదాసు సాగర్, హెచ్‌ఆర్ హరీష్ బండారి, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి'కి 269 దరఖాస్తులు

కరీంనగర్ బ్యూరో, మే 18( ప్రజాజ్యోతి )
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు.



మొత్తం 187 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణిలో 56 దరఖాస్తులు, హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణిలో 26 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా జిల్లాలో 269 దరఖాస్తులు సమర్పించారు.

## చేయూత పెన్షన్ దారులు లవ్ ఫోటో తీయించుకోగలరు

ఇల్లంతాకుంట మే 18 (ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వలంపట్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తేదీ 18/ 5/ 2026 నుండి 30/ 5/ 2026 వరకు చేయూత పెన్షన్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల లైవ్ అతంటికేషన్ ఫోటోను క్యాప్చర్ చేయడం జరుగుతుందనీ ఈ అవకాశాన్ని చేయూత పెన్షన్ దారులు.ఉపయోగించుకోవాలని గ్రామ సర్పంచ్ నేరెళ్ళ విజయ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు అభ్యర్థులు వారి యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ఫోన్ నెంబర్ తీసుకొని రాగలరు.

## వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్నికైన కరుణాకర్ కు సన్మానం చేసిన రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు.


వేములవాడ,మే,18:ప్రజాజ్యోతి.
వేములవాడ రూరల్ కాంగ్రెస్ నాయకులు నూతనంగా కాంగ్రెస్ పార్టీ రూరల్ కాంగ్రెస్ పార్టీ వేములవాడ అధ్యక్షులుగా ఎన్నికైన సోయనేని కర్ణాకర్ కు సోమవారం రోజున ఘనముగా సన్మానం చేశారు సంఘ స్వామి యాదవ్ మాట్లాడుచూ సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన కర్ణాకర్ సమర్థుడని అతనికి పదవి ఇచ్చి న్యాయం చేశారని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఎదురుగట్ల గ్రామ సర్పంచిగా మంచిగా పనిచేసి ఆదర్శం గా నిలిచాడు అని అన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సినీ యరు కాంగ్రెస్ నాయకులు బండ శ్రీనివాస్ యాదవ్ వంగపల్లి మల్లేశం అడికా జయపాలరెడ్డి వెలిచాల పెద్ద మల్లేశం వెలిచల మల్లేశం కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు.

## వేంపాడులో రూ. 30 లక్షల అభివృద్ధి పనికి శంకుస్థాపన

మంథని, మే18 (ప్రజాజ్యోతి):
మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని వేంపాడు గ్రామంలో రూ. 30 లక్షల అభివృద్ధి పనికి సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ సోమవారం శంకుస్థాపన చేశారు. వేంపాడు ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ.30 లక్షల డిఎంఎఫ్ టి నిధులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ నిధులు మంజూరు చేసిన ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో అభివృద్ధి చేసి చూపిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, వార్డు సభ్యుడు తోట శ్రవణ్ కాంగ్రెస్ నాయకులు కావటి సమ్మయ్య, సందీప్, వేంపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## కరీంనగర్ జిల్లాలో 50 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

- రూ.237 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- రికార్డు స్థాయిలో వారంలో 80 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు
- వచ్చే వారంలో లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ బ్యూరో, మే 18 (ప్రజాజ్యోతి )
కరీంనగర్ జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంలో 50 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని, వచ్చేవారం లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు లక్ష్యంగా నిర్దేశించామని, ఇప్పటి వరకు రైతులకు 237 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తో కలిసి అధికారులు, రైస్ మిల్లర్లు ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో 319 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సీజన్లో 3.61 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటికీ 3 లక్షల ఒక వెయ్యి మెట్రిక్ టన్నులు కొనుగోళ్ల కోసం వచ్చిందని తెలిపారు. వచ్చిన ధాన్యం నుండి ఒక లక్ష 58 వేల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేశామని, రైతులకు ఇందుకు సంబంధించి 237 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని వారం రోజుల్లోనే రికార్డు స్థాయిలో 80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. రానున్న వారంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళికతో ఉన్నామని అన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలోనూ అప్రమత్తంగా ఉంటూ సజావుగా సాగేలా చూడాలని తెలిపారు. రానున్న రెండు వారాలు మరింత కీలకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హమాలీల సమస్య ప్రధానంగా కనిపిస్తోందని, లోకల్ హమాలీలను ప్రోత్సహిస్తూ ఈ సమస్యను అధిగమించాలని మంత్రి సూచించారు. ధాన్యం విషయంలో మిల్లర్లు అధికారులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తనీయవద్దని అన్నారు.కరీంనగర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 50% కొనుగోళ్ల లక్ష్యాన్ని పూర్తి చేసి రాష్ట్రస్థాయిలో ముందున్నామని తెలిపారు. వారం రోజుల్లోనే 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మరో వారంలో లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి



రవాణాకు సంబంధించి పూర్తిస్థాయిలో అధికారాలు ఇచ్చామని, లారీ అసోసియేషన్ ప్రతినిధులు సహకరించి కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ కు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూసుకోవాలని, జిల్లా పంచాయతీ అధికారి హమాలీల సమస్య పరిష్కారమయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం లోడు పూర్తయిన ప్రతి వాహనం 24 గంటల్లోగా మిల్లులో అన్లోడ్ అయ్యేలా పక్కా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఎక్కువ పరిమాణంలో ధాన్యం కొనుగోలు చేస్తూ ఇంటర్మీడియట్ గోదాములను స్టోరేజీ కోసం వినియోగించాలని సూచించారు. మిల్లర్లకు అన్ని విధాలా ప్రభుత్వం సహకరిస్తుందని, అదే రీతిలో రబీ ధాన్యం కొనుగోళ్ల చెల్లింపుల విషయంలోనూ జిల్లా ముందు వరుసలో ఉందని తెలిపారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఒక లక్ష 58 వేల 382 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేశామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు 78% ఆన్లైన్లో నమోదు పూర్తయిందని తెలిపారు. 88% ధాన్యం మిల్లర్లు స్వీకరించారని అన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, రైస్ మిల్లులు, ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి:

### జీవన్ రెడ్డి డిమాండ్.. జగిత్యాల ముప్పాల చెరువు వద్ద స్థానిక రైతులతో కలిసి భారీ ధర్నా...

జగిత్యాల రూరల్, మే18(ప్రజాజ్యోతి):
జగిత్యాల అర్బన్ మండలం రఘురాములకోట శివారులోని ముప్పాల చెరువు, ఒర్రెలు కబ్జాకు గురి కావడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, స్థానిక రైతులు, జెడ్పీ మాజీ తొలి చైర్‌పర్సన్ దావ ముఖ్యమంత్రి కేసీఆర్ 'మిషన్ కాకతీయ' పథకం ద్వారా చెరువుల్లో పూడిక తీయించి, వాటిని అద్భుతంగా పునరుద్ధరించారని ఆయన గుర్తు చేశారు. జగిత్యాల పట్టణ సరిహద్దుల్లోని ముప్పాల చెరువు, మోతె చెరువు, కండ్లపల్లి చెరువు, చింతకుంట చెరువులు ప్రస్తుతం తీవ్ర సైతం మాయమైపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ఈ ధర్నాతో దిగివచ్చిన సంబంధిత ప్రభుత్వ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మట్టితో పూడ్చిన కాలువలలో నుండి మట్టిని వారం రోజుల్లోగా పూర్తిగా






వసంతతో కలిసి సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులు, కుంటలను కాపాడుతామని చెప్తున్న ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ మాటలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలినాళ్లలో అప్పటి ఆక్రమణలకు గురి అవుతున్నాయని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణదారులు చెరువు వాగులను, ఒర్రెలను యథేచ్ఛగా మట్టితో పూడ్చివేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా ముప్పాల చెరువుకు చెందిన సుమారు 100 ఎకరాల భూమి కబ్జాకు గురి అయిందని, చెరువుకు నీటిని తెచ్చే ఒర్రెలు తొలగించి, కాలువలను, ఒర్రెలను యథావిధిగా పునరుద్ధరిస్తామని అధికారుల బృందం నిరసనకారులకు స్పష్టమైన హామీ ఇచ్చింది. దీంతో రైతులు, నాయకులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు

సుల్తానాబాద్, మే 18: (ప్రజా జ్యోతి)
రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంట గ్రామంలో మార్క్‌ఫెడ్, సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న, వడ్ల కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందని రైతులు తెలిపిన నేపథ్యంలో ఎమ్మెల్యే అక్కడికక్కడే అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులకు అండగా ఉంటూ ఎలాంటి కటింగ్‌లు లేకుండా వడ్లు, మక్కలు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగంతో కలిసి రైస్ మిల్లర్లపై ఒత్తిడి తీసుకొస్తూ వడ్ల దిగుమతులను వేగవంతం చేస్తున్నామని, ప్రతి గింజ కొనుగోలు అయ్యే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా మక్కల కొనుగోళ్లలో ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. గత పాలనలో కొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరిగిందని, క్వింటాలుకు 10 కిలోల వరకు కటింగ్‌లు జరిగేవని ఆరోపించారు. ప్రస్తుతం పారదర్శకంగా కొనుగోళ్లు జరుగుతున్న



ప్పటికీ చిన్న చిన్న అంశాలను రాద్ధాంతం చేసి రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మినపల ప్రకాశ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, గ్రామ సర్పంచ్ సాయికిరణ్, సీఈఓ సతీష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పాత దూరదర్శన్ బంగ్లా స్థానంలో ఆధునిక గ్రంథాలయం

### ..డిజిటల్ హంగులతో విద్యార్థులు, నిరుద్యోగులకు సరికొత్త జ్ఞాన కేంద్రం

పెద్దపల్లి ప్రతినిధి, మే 18 ప్రజా జ్యోతి;
పెద్దపల్లి పట్టణంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఆధునిక వసతులు కల్పించే దిశగా కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. స్థానిక పాత ఐబీ గెస్ట్ హౌస్ సమీపంలో గత కొంతకాలంగా గ్రంథాలయంగా ఉపయోగంలో ఉన్న చారిత్రాత్మక 'దూరదర్శన్ బంగ్లా' భవనాన్ని అధికారులు జేసీబీ యంత్రాలతో కూల్చివేస్తున్నారు. శిథిలావస్థకు చేరిన ఈ పాత భవనం స్థానంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన సరికొత్త జిల్లా/శాఖ గ్రంథాలయ భవనాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మారుతున్న డిజిటల్ యుగానికి అనుగుణంగా కొత్త గ్రంథాలయాన్ని పూర్తి స్థాయి డిజిటల్ లైబ్రరీగా అభివృద్ధి చేయనున్నట్లు సమాచారం. కంప్యూటర్ ల్యాబ్‌లు, హైస్పీడ్ వై–ఫై సౌకర్యం, ఇ–బుక్స్, ఆన్‌లైన్ జర్నల్స్ అందుబాటులో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చదువుకునేలా అన్ని వసతులు కల్పించనున్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో యువత పోటీ పరీక్షల కోసం పట్టణానికి వస్తుంటారు. వారికి ప్రశాంత



వాతావరణంలో చదువుకునేందుకు విశాలమైన స్టడీ హాళ్లు, ప్రత్యేక రీడింగ్ రూమ్‌లు ఏర్పాటు చేయనున్నారు. గ్రూప్స్, సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన తాజా పుస్తకాలు, దినపత్రికలు, మ్యాగజైన్లు అందుబాటులో ఉంచనున్నారు. అదనంగా స్వచ్ఛమైన తాగునీరు, ఆధునిక శౌచాలయాలు, మెరుగైన గాలి, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలతో పాటు అవసరమైతే ఏసీ వసతిని కూడా కల్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకప్పుడు దూరదర్శన్ కేంద్రంగా, ఆపై గ్రంథాలయంగా ఎందరికో జ్ఞానాన్ని పంచిన ఈ ప్రదేశంలో ఆధునిక జ్ఞాన దేవాలయం రూపుదిద్దుకోనుండటంపై స్థానిక విద్యార్థులు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చొప్పదండి, మే 18 (ప్రజాజ్యోతి):
శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 35 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ



చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పిసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నూతన మండల, పట్టణ అధ్యక్షుల ఎన్నిక పై అభిప్రాయ సేకరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మండల కాంగ్రెస్ నాయకుడు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ లు అశోక్, గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, సర్పంచులు చొక్కల్ల తిరుపతి, మాచర్ల జగన్ ,బద్దెన పల్లి సతీష్, పెద్దెల్లి సురేష్, ఉప సర్పంచులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్, నాయకులు చందు, సుధాకర్ గౌడ్, గుర్రం రమేష్, కదారి శంకర్, మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,గ్రామ శాఖ అధ్యక్షులు,మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం..

### ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్, మే 18 ( ప్రజా జ్యోతి):
ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో సోమవారం రోజున సీసీ కెమెరాల పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి–నర్సింలు, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్ తాళ్ల విజయ్, మండల నాయకులు ఎదునూరి భానుచందర్, మీడిదొడ్డి భాను కుమార్, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, ముద్దం రాజు, మట్ట రమణారెడ్డి, కనమెని శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల దేవేందర్, బండారి సాయి, పోతారం నవీన్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతనకాంగ్రెస్,పట్టణఅధ్యక్షుడు,తుము, మధునుసన్మానించిన కాంగ్రెస్ కౌన్సిల్లర్లు .

వేములవాడ,మే,18:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలో సోమ వారం రోజున పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా నూతన ముగా నియమితులు అయినా సంద ర్భంగా మునిసిపల్ పాలకవర్గం తుమ్ మధును అయన స్వగృ హం లో ఘనముగా సన్మానం చేశారువేములవాడ పట్టణ కాంగ్రె స్ పార్టీ



పట్టణ అధ్యక్షులు గా తూమ్ మధును నియమించి నందుకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమం లో వేములవాడ పట్టణ మున్సిపల్ చైరన్ పుల్కాం రాజు , వైస్ చైర్మన్ నరాల శేఖర్ , కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, కొండా శేఖర్ అన్నారం శ్రీనివాస్ కోఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంఘ స్వామి యాదవ్ ఫిర్ మామ్మద్ కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు

## పేదలకు అన్నదానం

వేములవాడ,మే,18:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలో సోమ వారంరోజునమైవేములవాడచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలోదాతల సహకారంతో 1854 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్ర మంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న బీమే శ్వర ఆలయం వద్ద 50 మంది అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందనిఅన్నారు నేటిఅన్న దాతలుగా సోమవారం సందర్భంగా జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు, పెళ్లిరోజు సందర్భంగా మాధవి రామేశ్వర రావు దేశ్ పాండే దంపతులు, చిరంజీవి గంజి మోక్షిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నాగారం సికింద్రాబాద్ వాస్తవ్యులు తాతయ్య గారైన చాడగొండ రాజిరెడ్డి అన్నదానం చేశారు మీ పుట్టినరోజు , పెళ్ళిరోజు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట అన్నదానం చేయలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ నాగుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# వరదల సమయంలో అధికారుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించి సహకరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యమైన పత్రాలను వాటర్ ప్రూఫ్ జిప్ బ్యాగ్‌లలో భద్రపరచుకోవాలి
- వర్షాకాలం సీజన్‌కు ముందస్తు సన్నద్ధతలో భాగంగా విజయవంతంగా ఫ్లడ్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణ
- మున్నేరు వద్ద నిర్వహించిన మాక్ డ్రిల్, ఎవాక్యుయేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** వరదల సమయంలో అధికారుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించి సహకరించాలని, విపత్తుల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు జిల్లా యంత్రాంగాన్ని మాన్సూన్ సీజన్‌కు పూర్తి స్థాయిలో సిద్ధం చేసేందుకు చేపట్టిన ఫ్లడ్ మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.జిల్లాలోని మున్నేరు పరివాహక ప్రాంతంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్.డి.ఎం.ఏ) మార్గదర్శకాలు, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన వరద ప్రమాదాల మాక్ ఎక్సర్సైజ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వరదల వంటి విపత్తుల సమయంలో అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే ప్రాణనష్టం నివారించవచ్చని అన్నారు. సాధారణంగా ప్రజలు నీరు కళ్లకు కనిపించే వరకు ఇళ్లను ఖాళీ చేయరని, ఈ ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు అధికారికంగా ఎవాక్యుయేషన్ సూచనలు ఇచ్చినప్పుడు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని సూచించారు.వర్షాకాలంలో సంభవించే అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి సమాచారం అందిన వెంటనే వివిధ శాఖలు ఏ విధంగా స్పందించాలి, ప్రజలను ఎలా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి,రెస్క్యూ బృందాలు ఎలా పనిచేయాలి, రిలీఫ్ క్యాంపులను ఎలా నిర్వహించాలి వంటి అంశాలపై స్టెప్ బై స్టెప్ విధానంలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్,టిఎస్టి,అగ్నిమాపక,పశుసంవర్ధక శాఖ,వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విపత్తు సమయంలో చేపట్టాల్సిన చర్యలపై సాధన నిర్వహించి నట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి, భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవచ్చన్నారు. అంతకుముందు మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగ వరదల కారణంగా మున్నేరు పరివాహక ప్రాంతం ముంపుకు గురవుతుందని సమాచారం అందుకున్న జిల్లా కంట్రోల్ రూమ్ సంబంధిత అధికారులను, రెస్క్యూ బృందాలను అప్రమత్తం చేసింది. స్థానికంగా ఉన్న ఆపద మిత్ర వాలంటీర్ల సహకారంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి చేర్చడం జరిగింది.రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రిలీఫ్ క్యాంప్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అక్కడ బాధితులకు అందించాల్సిన ఆహారం, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.వరదల సమయంలో ప్రజలు ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్‌లు, భూ పత్రాలు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు, విలువైన వస్తువులను వాటర్ ప్రూఫ్ జిప్ బ్యాగ్‌లలో సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సమయంలో వెంట తీసుకుని వెళ్లేందుకు ప్రతి కుటుంబం ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అన్నారు.ప్రజల్లో విపత్తుల నిర్వహణపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక అవగాహన వీడియోలు రూపొందించి వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం జనరల్ ఆస్పత్రి వద్ద వరదలలో ఎవరైనా చిక్కుకుంటే వారిని సంరక్షించి వైద్య సేవలు అందించేలా మాక్ ఎక్సర్సైజ్ చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్డిఆర్ఎఫ్ 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ బి. మరియాదాస్, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్,ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఏఎంవిఐ,టీజీ ఎన్పిడిసిఎల్,వైద్య, ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ,మునిసిపల్, రెవెన్యూ, సివిల్ సప్లై,పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, రెస్క్యూ బృందాలు,ఆపద మిత్ర వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మే 18 నుంచి 23 వరకు పర్యాటక వారోత్సవాలు

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- పర్యాటక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాలను జిల్లాలో విజయవంతం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పర్యాటక వారోత్సవాల పోస్టర్‌లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మే 20న ఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నట్లు, మే 21న జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై యూట్యూబ్ వీడియో ప్రెజెంటేషన్ చేసిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టూరిజం సర్టిఫికెట్ ప్రధానం చేయబడు తుందని, మే 22న నేలకొండపల్లి బుద్ధ స్థూపం వద్ద స్వచ్ఛత/పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి సునీల్ రెడ్డి, తెలంగాణ టూరిజం అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్,టూరిజం ఉద్యోగి చంద్రశేఖర్ ఆజాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత టూరిజం రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి


- యువ టూరిజం క్లబ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 18,(ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మే 18 నుండి 23 వరకు నిర్వహించనున్న టూరిజం వారోత్సవాల సందర్భంగా "యువ టూరిజం క్లబ్" పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, యువత టూరిజం రంగంపై అవగాహన పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు యువతలో పర్యాటక ప్రదేశాల పట్ల ఆసక్తి పెంచడంతో పాటు వారసత్వ సంపద పరిరక్షణపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. టూరిజం వారోత్సవాల సందర్భంగా జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా మే 19న పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్ట్ వద్ద టూరిజం అవేర్‌నెస్ డ్రైవ్, మే 20న లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ రామవరం బౌద్ధ రాక్ కేవ్స్ వద్ద హెరిటేజ్ వాక్, మే 21న జిల్లాలోని యూట్యూబర్లతో సమావేశం, మే 22న బౌద్ధ రాక్ కేవ్స్ ప్రాంతంలో స్వచ్ఛత డ్రైవ్, మే 23న పాల్వంచలోని ఐడాక్‌లో బ్రాండ్ కిట్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు .టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సర్టిఫికేట్ కోర్స్ ఆన్ మ్యూజియాలజీ" "సర్టిఫికేట్ కోర్స్ ఆన్ ఆర్కియాలజీ" కోర్సులను యువత వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కోర్సుల ద్వారా పర్యాటక, పురావస్తు, మ్యూజియం రంగాల్లో ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. కోర్సులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. నాగరాజును సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9849905722, 9849905723 అందుబాటులో ఉంటాయన్నారు.

## సూపర్ లగ్జరీ చార్జీతో లహరి నాన్ ఎసి, స్లీపర్ కం సీటర్ బస్సులో ప్రయాణం

- ఆర్టిసి డిపో మేనేజర్ గురజాల లక్ష్మీనారాయణ



**సత్తుపల్లి మే18(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి నుండి హైదరాబాద్ స్లీపర్ కం సీటర్,లహరి,నాన్ ఎసి బస్సులో సూపర్ లగ్జరీ చార్జీతో ప్రయాణించవచ్చునని సత్తుపల్లి డిపో మేనేజర్ గురజాల లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లి నుండి హైదరాబాదు, హైదరాబాదు నుండి సత్తుపల్లి లహరి,నాన్ ఏసి, స్లీపర్ కం సీటర్ బస్సును ఏర్పాటు చేయడం జరిగినది అని అన్నారు. ఈ బస్సు సత్తుపల్లి నుండి రాత్రి 11: 15 గంటలకు 8885 సర్వీస్ నెంబర్ తో బయలుదేరుతుంది అన్నారు. అదేవిధంగా హైదరాబాదు బిహెచ్ఇఎల్ నుండి సత్తుపల్లి రాత్రి 9:00 గంటలకు 8886 సర్వీస్ నంబర్ తో బయలుదేరుతుంది అని డిపో మేనేజర్ తెలిపారు. లహరి నాన్ ఎసి స్లీపర్ కం సీటర్ బస్సులలో సూపర్ లగ్జరీ చార్జీతో ప్రయాణించవచ్చునని ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ కు బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లి కు ఏ.సి రాజధాని బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వేసవిలో చల్ల,చల్లగా ప్రయాణించవచ్చునని ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సత్తుపల్లి నుండి బిహెచ్ఇఎల్ ఉదయం 7.45,9.15,10.00 రాత్రి 9.00,9.45, 10.30 గంటలకు ఏసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు అన్నారు. అదేవిధంగా బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లి ఉదయం 8.00,9.00,10.00 రాత్రి 9.00,10.00,11.00 గంటలకు ఏసీ బస్సులు కలవు అని డిపో మేనేజర్ తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలోని ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజా వినతులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంసూర్ మండలం మర్లపాడు గ్రామంలోని స్టేట్ పంచాయత్ రాజ్ చాంబెర్ ఫార్మర్ డైరెక్టర్ భీం రెడ్డి పుల్లా రెడ్డి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఎం. అంజయ్య ఇంటి వరకు సిసి డ్రైయిన్ నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పంచాయత్ రాజ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజెర్ల మండలం రాజ్యతండా కు చెందిన టి.సునీత,బి.కృష్ణ, సత్యనాగేంద్ర ముగ్గురు కలిపి గుంద్రాతిమడుగు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 46/ఊ/2/1/2 లో కొంత భూమి ఉందని, వీటి మార్కెట్ విలువ అధికంగా ఉందని దీనిని తగ్గించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అదనపు కలెక్టర్ రెవెన్యూకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ కరీమ్ టీ హబ్ డయాగ్నస్టిక్ సెంటర్ నందు ఔట్సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నప్పుడు టర్మినేషన్ పద్ధతిలో విధుల నుండి తొలగించారని తిరిగి తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంఅండ్ హెచ్ఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే క్రీడా స్ఫూర్తి, దేశభక్తి భావం పెంపు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** క్రీడలతోనే క్రీడా స్ఫూర్తి, దేశభక్తి భావం, యువశక్తి వికాసం పెంపొందుతాయని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రజా పాలన - 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో భాగంగా యువజన క్రీడా వారోత్సవాలను ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ప్రారంభించారు. 5కే రన్‌కు జెండా ఊపి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. యువతలో శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత,క్రమశిక్షణ, చైతన్యం,ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే ఈ వారోత్సవాల లక్ష్యమని తెలిపారు. క్రీడలు ఉపాధి అవకాశాలకు కూడా దోహదపడతాయన్నారు.నేడు ఉదయం 10:30 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియం, ఖమ్మంలో "కెరీర్ ఌ స్కిల్ డెవలప్‌మెంట్ - ఎంపవర్ స్కిల్, స్కిల్ ఎంపవర్ ఫ్యూచర్" అనే అంశంపై కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం యూట్యూబ్ లైవ్ ద్వారా http://youtube.com/live/RSjzwuLO_XE లో ప్రసారం అవుతుంది. క్రీడాకారులు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని డీవైఎస్‌వో పిలుపునిచ్చారు.మొదటి రోజు కార్యక్రమాలు వారోత్సవాల్లో భాగంగా మొదటిరోజు "ఫిట్ ఌ యాక్టివ్ తెలంగాణ" కార్యక్రమం కింద యోగా, ఏరోబిక్స్, మెడిటేషన్, 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, వాకర్స్, విద్యార్థులు, వైద్య అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉదయ్ కుమార్, నాగమణి, కోచ్‌లు గౌస్, ఎస్.ఎస్. ఎస్.మూర్తి, చారి, చంద్రకాంత్, కైలాష్, కొండల్ మోహన్, నాగరాజు, సురేష్, హరీష్, నోయల్ జాక్సన్, సీనియర్ బ్యాడ్మింటన్ ప్లేయర్లు, మారథాన్ ప్లేయర్లు, డీఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులు వాడాలి


- ఆరోగ్యకర పంటలు పండించాలి: హేమంత కుమార్
- మార్కెట్లో గిరాకి ఉన్న వరి రకాల మాత్రమే సాగు చేయాలి: శ్రీజన్



**సత్తుపల్లి మే18(ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట అసోసియేట్ డీన్ డా. జె. హేమంత కుమార్, డా. ఎ. శ్రీజన్ సత్తుపల్లి మండలంలోని సిద్ధారం గ్రామంలో ఈరోజు సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. జై హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతు సోదరులు సేంద్రీయ వ్యవసాయం, సిఫారసు చేసిన మేరకు ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, రాబోయే వానాకాల పంట సాగుకు సమాయత్తం కావాలని సూచించారు. అలాగే వివిధ పంటల్లో చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు వివరిస్తూ,తగు సూచనలు అందించారు. రైతులు పంట మార్పిడి పాటించాలని,వరి పంట యొక్క విస్తీర్ణాన్ని తగ్గించాలని,ఆయిల్ పామ్ పంట సాగును పెంచాల్సిన అవసరం చాలా ఉందని కోరారు.ఆయిల్ పామ్ పంట సాగు మరియు అంతర పంటలు చీడపీడల గురించి వివరించి రైతుల సందేహాలకు తగిన పరిష్కారాలు తెలిపారు.డా. ఎ. శ్రీజన్ సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించుటంతోపాటు మార్కెట్లో గిరాకీ ఉన్న వరిరకాలతో,పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ అధికారి వై. శ్రీనివాస రావు, సిద్ధారం సర్పంచ్ టి. మధు, వ్యవసాయ విస్తరణాధికారి ఆశాజ్యోతి,రైతులు పాల్గొన్నారు. రైతు సోదర సోదరీమణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంక్షేమ పథకాలను సత్వరమే అందించాలి

ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం టౌన్ , మే 18 ప్రజాజ్యోతి** వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాల కొరకు అర్జీలు పెట్టుకునే గిరిజనులకు సత్వరమే అందేలా సంబంధిత యూనిట్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యూనిట్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి దరఖాస్తులను, ఫిర్యాదులను సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏడిఎంహెచ్వో సైదులతో కలసి స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఏజెన్సీ ఏరియాలోని పలు మండలాలు, గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో గిరిజనులు హాజరై తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను పి ఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, పి వి టి జి అధికారి గన్యా, ఎల్ టి ఆర్ డి టి మణిధర్, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, హౌసింగ్ ఏఈ హేమంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ పాల్గొన్నారు.


## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఆర్ఓ పద్మావతి



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 18 ,(ప్రజా జ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా రెవెన్యూ అధికారిగా (డిఆర్ఓ) నియమితులైన ఎస్. పద్మావతి సోమవారం జిల్లా కలెక్టర్ అంకి త్‌ను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు మొక్కను అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పరిపాలన, రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలపై స్వల్పంగా చర్చించారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన నాగండ్ల దీపక్ చౌదరి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడ బిడ్డలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు ఇవ్వాలనే సంకల్పంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం ను 1 టౌన్ ప్రాంతం లోని 22 వ డివిజన్ లో డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డ సంతోషంగా ఉండాలని వారు సంతోషంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుందని తద్వారా రాష్ట్రం కూడా సుభిక్షంగా ఉంటుందని ఆడబిడ్డల పక్షపాతి గా ఉన్న ఈ ప్రజా ప్రభుత్వం లో అన్ని పథకాలు మహిళ ల కే కేటాయించడం జరిగిందని, ఎన్నడూ లేని విధంగా మంచి నాణ్యమైన చీరలు ఆడ బిడ్డలకు అందచేయడం సంతోషంగా ఉందని అన్నారు. అదే విధంగా అక్కడి స్థానికులు తెలియపర్చిన విద్యుత్ లైన్ల సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించ వలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ ఉపాధ్యక్షులు కోసూరి ప్రసాద్,పాలకుర్తి నాగేశ్వరరావు,కార్యదర్శి కోనేటి నారాయణ 22 వ డివిజన్ కాంగ్రెసు నాయకులు. కొలికపొంగు రమేష్, వాలూరి ఝాన్సీ, ఆర్ కె కాటబత్తిని జంగిలీ ప్రసాద్, రజనీ, రహీమా ఆర్ పి రేష్మ ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు

## ఉమ్మడి ఆదిలాబాద్ మైనారి టీల సమస్యలపై ఉన్నత స్థా యి సమీక్ష

ఆదిలాబాద్ బ్యూరో, మే 18, (ప్రజా జ్యోతి): ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రణాళికలు రూ పొందించుకొని, పకడ్బందీగా అమలు చేయాలనీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.




సోమవారం ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలోని మై నారిటీల సమస్యలు, విద్యా సంస్థల బలోపేతం, మౌలిక వసతుల కల్పన పై ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు.
ఈ సందర్భంగా ఇటీవల విడు దలైన 10వ తరగతి, ఇంటర్మీ డియట్ ఫలితాలతో పాటు, ప్రధానమంత్రి జన్ వికాస్ కా ర్యక్రమం కింద జిల్లాకు మం జూరైన మూడు టెమ్రీస్ పాఠ శాలల భవ నాల ప్రా రంభోత్స వాలు, నియాజక వర్గాల వారీ గా సమస్యలపై మంత్రి సమీ క్షించారు. ప్రత్యేక మైనారిటీ డిగ్రీ కాలేజ్, ఖబ్రస్తాన్‌లకు కాం పౌండ్ వాల్స్, నీరు, లైటింగ్ వసతులు, యువత కోసం స్కి ల్ డెవలప్‌మెంట్ సెంటర్, బో థ్ నియోజకవర్గ పరిధిలోని బోథ్, నెరడిగొండ, ఇచ్చోడ షా దీ ఖానా పనులకు నిధుల వి డుదల, పేద వితంతువులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పై సుదీర్ఘంగా చర్చించి, నివేది కలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, స్థానిక ఎ మ్మెల్యే పాయల్ శంకర్, స్థాని క సంస్థల అదనపు కలెక్టర్ రా జేశ్వర్, టెమ్రీస్ సెక్రటరీ ఫహీ మ్ ఖురేషి, సెక్రటరీ షఫీయు ల్లా, మైనారిటి సంక్షేమ అధికా రి కలీం, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్' కీలకం

మొదటిపేజీ తరువాయి..

మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నె÷-లకెస్ రోడ్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు




పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. ÷-రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో÷-డలెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి.
అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్, ÷ర్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ , రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచ్ఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశుసంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాక్ డ్రిల్‌ను విజయవంతం చేశారు.

# నిజామాబాద్‌కు పంగనామాలు

మొదటిపేజీ తరువాయి..

పిసిసి చీఫ్ తతెత్తుకోలేక పోతున్నారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను రాజకీయంగా అణగదొక్కేందుకే జిల్లాకు మొండిచేయి చూపించారని విమర్శించారు. ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఈ జిల్లాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తిరుగుతున్నారని ప్రశ్నించారు.



నిజామాబాద్‌కు అవుటర్ రింగ్ రోడ్ ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందూరు ప్రజలను మోసం చేస్తే వారే బుద్ధి చెబుతారన్నారు. దేవుళ్లను మోసం చేసిన వాడికి ప్రజలను మోసం చేయటం లెక్క కాదని నిజామాబాద్ బీజేపీ ఎంపీ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి కావని కుండ బద్దలు కొట్టారు. ఇప్పటి వరకు నిజామాబాద్ నగరంలో 25 శాతం డ్రైనేజీ పనులు కూడా పూర్తి కాలేదన్నారు. రూ.162 కోట్లకు గాను కేవలం రూ. 10 కోట్ల నిధులు మాత్రమే యుడిసికి ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. 2039 వరకు రాహుల్ ప్రధాని కారని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. అంటే రాహుల్ ఇక ప్రధాని కాలేరని తెలంగాణ సీఎం చెప్పారు. తద్వారా ఇంకో పదేళ్ల దేశంలో బీజేపీ ఉంటుందని తెలంగాణ సీఎం ఒప్పుకున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి బదులు కోమటిరెడ్డి లాంటి జెన్యూన్ పర్సన్‌ని తెలంగాణ ముఖ్యమంత్రిగా నియమించాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ స్పష్టం చేశారు. బుల్లెట్ రైల్ కారిడార్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. పట్టణాన్ని అప్ గ్రేడ్ చేస్తానని ప్రకటించిన బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌నే ప్రజలు నమ్మలేదని.. ఇక లేని ఫ్యూచర్ సిటీ అంటే నమ్ముతారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ చురకలు అంటించారు.

# మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

మొదటిపేజీ తరువాయి..

భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో



భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్-నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇస్రో-నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్-నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.

# రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు

## ముస్లింలకు సిఎం యోగీ ఆదిత్యానాథ్ హెచ్చరిక

లక్నో,మే18(ప్రజాజ్యోతి): ఇకపై రోడ్లపై నమాజ్ చేయడం ఉ దరదని యూపి ప్రభుత్వం హెచ్చరించింది. రోడ్లపై నమాజ్ చేసే ముస్లింలకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరికలు చేశారు. రోడ్లపై నమాజ్ చేయకుండా సంయమనం పాటించాలని, చట్టం అందరికీ సమానమేని అన్నారు. లఖ్‌నవూలో సోమవారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో పేర్కొన్నారు. 'రోడ్లున్నవి ప్రజల రాకపోకల కోసం. వారికి అసౌకర్యం కలిగిస్తే ఊరుకోం. ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి' అని అన్నారు. 'ఉత్తర్‌ప్రదేశ్‌లోని రోడ్లపై నమాజ్‌లు చేయరా అని తరచూ కొందరు నన్ను అడుగుతుంటారు. అలాంటివి ఇక్కడుండవని చెబుతుంటాను. కావాలంటే వెళ్లి చూసుకోమంటాను. రోడ్లున్నవి ప్రజా రవాణా కోసం. ఎవరైనా రోడ్ల కూడళ్ల వద్దకు వచ్చి ట్రాఫిక్‌ను దిగ్బంధించవచ్చా? ప్రజారవాణాకు అంతరాయం కలిగించే హక్కు వారికి ఎవరిచ్చారు?. మరికొందరు అడుగుతుంటారు. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అంటారు. దానికి మా సమాధానం ఒక్కటే. మసీదుల్లో షిఫ్టుల ప్రకారం నమాజ్ చేసుకోండి. ఇంట్లో జాగా లేకుంటే దానికి తగ్గట్టుగా జనాభా ఉండేలా చూసుకోండి. జనాభాను పెంచుకోకండి. చట్టం అందరికీ సమానమే. ప్రభుత్వ నిబంధనలు కూడా చట్టంతో సమానం' అని యోగి వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ఇటీవల పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కూడా యోగి ఆదిత్యనాథ్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై నమాజ్‌లను మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ ప్రభుత్వం అనుమతించ డాన్ని తప్పుపట్టారు. ఆయన వ్యాఖ్యలను టీఎంసీ తోసిపుచ్చింది. మైనారిటీలను యోగి ఆదిత్యనాథ్ బెదిరిస్తున్నారంటూ వ్యాఖ్యానించింది. ఇకపోతే కోర్టు కూడా గతంలో ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. రోడ్లపై నమాజుతో ప్రజలకు ఇబ్బంది క లిగించవద్దని హెచ్చరించింది.

# కెబిఆర్ పార్క్ చుట్టూ చెట్ల నరికివేతపై స్టే

మొదటిపేజీ తరువాయి..

ఓ పిటిషన్ దాఖలైంది. సోమవారం జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ముందు ఈ పిటిషన్‌పై విచారణ జరిగింది. పర్యావరణ ప్రేమికుల తరఫున సీనియర్ కౌన్సిల్ కె. వివేక్ రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. చెట్ల నరికివేత వల్ల వస్తున్న పర్యావరణ నష్టాన్ని వివరించి, ప్రభుత్వ నిర్మాణ పనులపై స్టే విధించాలని కోర్టును కోరారు. దీంతో చెట్ల నరికివేతపై స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను జూలై 27కు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు స్టే ఆదేశాలతో ఎస్ఆర్‌డీపీ పనులు తాత్కాలికంగా నిలిచిపోనున్నాయి. ప్రధానంగా కేబీఆర్ జంక్షన్ పరిసరాల్లో ఫ్లై ఓవర్ల నిర్మాణానికి భారీ ఆటంకం ఏర్పడింది.



# చంద్రనాథ్ రథ్ హత్య కేసులో కీలక పరిణామం

## షూటర్‌ను యూపిలో అరెస్ట్ చేసిన సిబిఐ


కోల్‌కతా,మే18(ప్రజాజ్యోతి): పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్ రథ్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. చంద్రనాథ్‌ను కాల్చిచంపిన షూటర్ రాజ్‌కుమార్‌ను ఉత్తర్‌ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో సీబీఐ సోమవారంనాడు అరెస్టు చేసింది. ఉత్తర్‌ప్రదేశ్ పోలీసుల సాయంతో ఈ అరెస్టు జరిగింది. ఇప్పటికే ట్రాన్సిట్ రిమాండ్ తీసుకున్న సీబీఐ మంగళవారం నాడు కోల్‌కతాలోని సీబీఐ ప్రత్యేక కోర్టు ముందు అతన్ని హాజరుపరచనుంది. సువేందు అధికారికి అత్యంత విశ్వసనీయుడుగా చంద్రనాథ్ రథ్‌కు పేరుంది. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన రెండ్రోజుల తర్వాత మే 6వ తేదీ రాత్రి చంద్రనాథ్ కోల్‌కతా వెళ్తుండగా నార్త్ 24 పరగణాల జిల్లాలోని దోల్తాలో హత్యకు గురయ్యారు. మోటార్ బైక్‌పై వచ్చిన దుండగులు అత్యంత సమీపం నుంచి ఆయనపై కాల్పులు జరిపారు. ఈ హత్య కేసును తొలుత సిట్ చేపట్టింది. చంద్రనాథ్ కుటుంబానికి న్యాయం చేస్తానని వాగ్దానం చేసిన సీఎం ఆ తర్వాత కేసును సీబీఐకి అప్పగించారు. ఇప్పటికే ఈ కేసులో మయాంక్ రాజ్ మిశ్రా, విక్కీ మౌర్య, రాజ్ సింగ్ అనే ముగ్గురిని అరెస్టు చేశారు. మిశ్రా, మౌర్యలను బిహార్‌లోని బక్సర్‌లోనూ, సింగ్‌ను యూపీలోని బల్లియాలో అదుపులోనికి తీసుకున్నారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపి తాము ఘనవిజయం సాధించడంతో టీఎంసీనే ఈ హత్యకు పాల్పడిందని బీజేపీ తొలుత ఆరోపించింది. టీఎంసీ ఎంపీ అభిషేక్ ప్రమేయం ఉందంటూ అనుమానం వ్యక్తం చేసింది. అయితే ఈ ఆరోపణలను టీఎంసీ తోసిపుచ్చింది. ఈ హత్యతో ప్రమేయం ఉన్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కోర్టు పర్యవేక్షణలో కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేసింది.

# ఈపీసెట్ 2026లో ఎంజేపి విద్యార్థుల హవా

## అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఐదువేల లోపు ర్యాంకులు

## ఇంజనీరింగ్‌లో 10వేల లోపు ర్యాంకులు

హైదరాబాద్,మే18(ప్రజాజ్యోతి): మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సోసైటీ విద్యార్థులు ఈఏపీసెట్-2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్ , ఫార్మసీ మరియు ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నత విద్యా కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో 3781 మంది విద్యార్థులు క్వాలి÷ అయ్యారు. వీరిలో ఐదువేల లోపు ర్యాంక్ 46మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ 178 మంది విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హర్షిణి (516వ ర్యాంక్), కల్పిత (1315 ర్యాంక్), కె. శ్రవణ్ కుమార్ (1377 ర్యాంక్), టి. నవ్య(1692 ర్యాంక్) అత్యుత్తమ ర్యాంక్ సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో బి. అనిరుధ్ (3513 ర్యాంక్ ), జి. వినోద్ కుమార్ (3568 ర్యాంక్ ), ఎన్. రుషిక్ వర్మ (4433 ర్యాంక్) సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో మొత్తం 1626 మంది ఎంజెపి విద్యార్థులు క్వాలి÷ కాగా వీరిలో ఐదు వేల లోపు ర్యాంక్ సాధించిన వారు 43 మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ సాధించిన వారు 122 మంది విద్యార్థులు ఉన్నారు. 20000 లోపు ర్యాంక్ 247 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 703 మంది విద్యార్థులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 2155 మంది విద్యార్థులు క్వాలి÷ కాగా వారిలో 5000 లోపు ర్యాంక్ ముగ్గురు విద్యార్థులు, 10000 లోపు ర్యాంక్ 56 మంది విద్యార్థులు, 20000 లోపు ర్యాంక్ 167 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 412 మంది విద్యార్థులు సాధించారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చేరేందుకు అరజత సాధించిన విద్యార్థులను, బోధన సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్య కార్యదర్శి బాల మాయా దేవి గారు, ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు. ఈ ఫలితాలు బీసీ గురుకుల విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు. ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు మెరుగు పరిచామని, ప్రత్యేక ఆన్ లైన్ కోచింగ్ ద్వారా విద్యార్థులకు అవసరమైన పోటీ పరీక్షల శిక్షణ అందిస్తున్నామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ మాత్రమే ఉండగా గత ఏడాది కొత్తగా పది సిఓఇలు లు, ఈ ఏడాది మరో పది సిఓఇలు ఏర్పాటు చేశామన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967